తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

ఆదివారం

28 ఏప్రిల్ 2024

సంపుటి : 01

సంచిక : 330

పేజీలు : 8

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం

- భవిష్యత్తులోనూ ప్రజల కోసం కొట్లాడుతాం
- తెలంగాణ భవన్‌లో పార్టీ జెండా ఆవిష్కరణలో కెటిఆర్

తరంగాలు-హైదరాబాద్,

విజయాలకు పొంగిపోము అపజయాలకు కృంగిపోమనేలా తమ ప్రస్థానం సాగుతుందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు ఒక గొంతుక ఉండటం అవసరమని, తెలంగాణకంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. 2001లో ఉన్న శూన్యం లాంటి వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్‌ను కేసీఆర్ ఏర్పాటు చేశారని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కేసీఆర్ నడిపిన తెలంగాణ -మిగతా 2 లో

# రిజర్వేషను కల్పించడమే కాంగ్రెస్ ఎజెండా



- రిజర్వేషన్ల రద్దుకు బిజెపి కుట్రలు
- దామాషా ప్రకారం రిజర్వేషన్లు మా సిద్ధాంతం
- అందుకే కులగణన చేపట్టాలన్నది కాంగ్రెస్ నిర్ణయం
- 400 సీట్ల లక్ష్యం వెనక రాజ్యాంగం మార్చే కుట్ర
- మీడియా సమావేశంలో సిఎం రేవంత్

పూర్తి హిందూరాజ్యంగా మార్చే కుయుక్తులు

తరంగాలు-హైదరాబాద్,

అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ పార్టీ అజెండా అని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశంలో బీసీలు 50శాతానికి పైగా ఉన్నారని, జనగణన చేసి వారికి రిజర్వేషన్లు పెంచుతామని రాహుల్‌గాంధీ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఈ దేశ రాజకీయాలను, సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, ఉపాధి అవకాశాలను ప్రభావితం చేసే అంశంపై విస్పష్టంగా మాట్లాడాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకుందని అన్నారు. దేశంలో రిజర్వేషన్లు కొనసాగాలంటే కాంగ్రెస్‌కు ఓటేయాలని రేవంత్ విజ్ఞప్తి చేశారు. శనివారం జూబ్లీహిల్స్ లోని తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అక్రమంగానో.. దౌర్జన్యంగానో.. 400 సీట్లు సాధించి రాజ్యాంగం ప్రాథమిక సూత్రాలపైనే దాడి చేయాలని మోదీ, అమిత్ షా కంకణ బద్ధులై ఉన్నారు. ఇందులో భాగంగానే దేశం నలుమూలలా తిరుగుతూ అన్ని రకాల వ్యవస్థలు, సంస్థల్ని ఉపయోగించుకొని ముప్పేట దాడి చేస్తున్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకున్న తర్వాత భాజపాపై .. కాంగ్రెస్ స్పష్టమైన ఆరోపణలు చేస్తోంది. కాంగ్రెస్ ప్రశ్నలకు ఇప్పటి వరకు నరేంద్రమోదీ, అ -మిగతా 2 లో



## దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి

- మూడోసారి మోడీనే గెలిపించాలి
- పోరుబందర్ ఎన్నికల ప్రచారంలో అమిత్ షా పిలుపు

తరంగాలు-పోరుబందర్

వరుసగా మూడోసారి నరేంద్ర మోదీని భారత ప్రధానిని చేయాలని దేశ ప్రజలకు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పిలుపునిచ్చారు. శనివారం పోర్ బందరులో బీజేపీ అభ్యర్థి మనుశుక్ మాండవ్యాకు మద్దతుగా నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో అమిత్ షా మాట్లాడారు. ముచ్చటగా మూడోసారి ప్రధానిగా నరేంద్ర మోదీ అవకాశం ఇస్తే.. ఆయన దేశంలో నక్సలిజానికి, ఉగ్రవాదానికి చరమగీతం పాడతారన్నారు. అయితే కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని బీజేపీ రద్దు చేసిందని.. అయితే ఆ ఆర్టికల్ రద్దును కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్రంగా వ్యతిరేకించారని అమిత్ షా ఈ సందర్భంగా గుర్తు చేశారు. కాశ్మీర్‌లో రక్త ప్రవాహం కోసమే రాహుల్ ఈ విధంగా వ్యవహరించారని అమిత్ షా ఆరోపించారు. గత అయిదేళ్లలో కాశ్మీర్‌లో ఒక్క రక్తపాత ఘటన కూడా చోటు చేసుకోలేదని అమిత్ షా ఈ సందర్భంగా ఉదాహరించారు. -మిగతా 2 లో



## మోడీ గుప్పిట్లో రాజ్యాంగ వ్యవస్థలు

- ప్రమాదంలో దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ
- ప్రజలకు స్వేచ్ఛ లేకుండా చేసే కుట్ర
- మేడిగడ్డ కుంగితే కెసిఆర్ బాధ్యతారహిత వ్యాఖ్యలు
- కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం
- మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపణ

తరంగాలు-వరంగల్,

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రమాదంలో ఉందని, కేంద్రంలోని మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై దాడి చేస్తుందని మాజీమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆరోపించారు. ప్రధాని మోదీ రాజ్యాంగ వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకున్నారని కడియం మండిపడ్డారు. దేశంలో ప్రజలకు ఉన్న స్వేచ్ఛా వాతావరణాన్ని లేకుండా చేసే కుట్ర మోదీ చేస్తున్నారని కడియం శ్రీహరి ఆరోపించారు. మేడిగడ్డ కుంగితే కెసిఆర్ బాధ్యతారహితంగా -మిగతా 2 లో



## మారిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీలు

-మే 24 నుండి జూన్3 వరకు పరీక్షల తేదీల మార్పు

హైదరాబాద్,

తెలంగాణ ఇంటర్ బోర్డు కీలక ప్రకటన చేసింది. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీల్లో మార్పులు చేసింది ఇంటర్ బోర్డు. ముందుగా మే 24 నుండి జూన్ 1 వరకు ఉన్న పరీక్షల తేదీలను.. మే 24 నుండి జూన్3 వరకు పరీక్షల తేదీలను మార్చింది బోర్డు. మే 27న నల్లగొండ?ఖమ్మం?వరంగల్ పట్టభద్రుల -మిగతా 2 లో

# ఉద్యమం చేసి సాధించిన తెలంగాణను కాపాడాం




- అభివృద్ధి పథకాలతో ముందుకు తీసుకున వెళ్లాం
- మా పథకాలు అమలు చేయకుండా చతికిల
- నాగర్‌కర్నూలు ప్రచారంలో బిఆర్ఎస్ అధినేత కెసిఆర్

తరంగాలు-నాగర్‌కర్నూల్,

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అమలు చేసిన పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నిలదీశారు. కొత్తగా గడ్డపార పట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా..? గత ప్రభుత్వంలో అమలైన పథకాలను అమలు చేయొచ్చు కదా..? అని అడిగారు. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో నిర్వహించిన రోడ్ షోలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఇవాళ గొప్పదినం. తెలంగాణ పార్టీ పుట్టిన దినం. 23 ఏండ్ల క్రితం తెలంగాణ సాధించాలని ఆనాడు పిడికెడు మందితో, గుండె ధైర్యం తెచ్చుకుని ఏపీ నుంచి బయటపడాలని ఉక్కు సంకల్పంతో యుద్ధం ప్రారంభించాం. పెరిగాం. మహాసముద్రం అయ్యాం. ఉప్పెనలా ఉద్యమం నడిపాం. ఆ క్రమంలో చాలా సార్లు నాగర్‌కర్నూల్ వచ్చాను. పార్టీకి 14 ఏండ్లు పూర్తయ్యే సమయంలో ఆమరణ దీక్షకు పూనుకుని కేసీఆర్ సచ్చుడో.. తెలంగాణ వచ్చుడో తేలాలని ఆనాడు దీక్షకు పోతే ఖమ్మం జైల్లో వేశారు. మీరంతా ఉప్పెనలా ఉద్యమించారు. చివరకు కష్టపడి తెలంగాణ తెచ్చుకున్నాం. తెచ్చుకున్న తెలంగాణలో పాలమూరు నా గుండెల్లో ఉంటది. ఈ మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ సాధించుకున్నాం. ఆ గౌరవం చరిత్రలో మహబూబ్‌నగర్‌కు ఉంటది అని కేసీఆర్ తెలిపారు. కులం, జాతి, మతం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలను కోడి పిల్లలను సాదుకున్నట్టు పదేండ్లు గులాబీ జెండా కింద సాదుకుని, బ్రహ్మాండంగా అభివృద్ధి చేసుకున్నాం. 50 ఏండ్లు కాంగ్రెస్, టీడీపీ పాలన ఉంటే పాత మహబూబ్‌నగర్ జిల్లాకు ఒక్క మెడికల్ కాలేజైనా వచ్చిందా..? ఇవాళ ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయి -మిగతా 2 లో

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మేస్థితి లేదు

- ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్‌ది మూడో స్థానమే
- మార్నింగ్ వాకర్స్‌తో బండి భేటీ



తరంగాలు-కరీంనగర్,

కాంగ్రెస్ పార్టీని దేశ ప్రజలే నమ్మే పరిస్థితిలో లేరని కరీంనగర్ బీజేపీ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. మార్నింగ్ వాకర్స్‌తో అక్కడ మాట్లాడారు. మోడీకి మద్దతు ఇవ్వాలని కోరారు. -మిగతా 2 లో

## మారిన ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల తేదీలు

(మొదటి తరువాయి)

ఎమ్మెల్సీ ఉప ఎన్నిక ఉన్న నేపథ్యంలో ఈ మార్పులు చేసినట్లుగా తెలుస్తుంది. ఫస్టియర్, సెకండియర్ పరీక్షలు ఒకే రోజున నిర్వహిస్తారు. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఇంటర్ ఫస్ట్ ఈయర్ ఎగ్జామ్స్, మధ్యాహ్నం 2.30 నుండి సాయంత్రం 5.30 వరకు ఇంటర్ సెకండ్ ఈయర్ పరీక్షలు నిర్వహించనున్నట్లుగా ఇంటర్ బోర్డు తెలిపింది. సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఏప్రిల్ 25 నుంచి మే 2 వరకు పరీక్ష ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. కాగా ఇటీవలే ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ పరీక్షల ఫలితాలు వెలువడ్డాయి. ఫస్టియర్ ఫలితాల్లో రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాలో టాప్ లోనిలవగా..సెకండియర్ రిజల్ట్ లో ములుగు జిల్లా అత్యధిక ఉత్తీర్ణతతో ఫస్ట్ ప్లేసులో నిలిచింది. ఫస్ట్ ఇయర్‌లో 60.01 శాతం ,సెకండియర్ లో 64.19 శాతం ఉత్తీర్ణత సాధించారు.

## ప్రజల గొంతుకగా మాట్లాడుతూనే ఉంటాం

(మొదటి తరువాయి)

ఉద్యమం దేశంలోని అనేక రాష్ట్రాలకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక ఉద్యమాలకు ఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో పార్టీ జెండాను కేటీఆర్ ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజల సహకారంతోనే రాష్ట్రం సహకారమయిందని, పార్టీ తరఫున ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమన్నారు. సమైక్యవాద శక్తుల కుట్రలను ఛేదించి తెలంగాణ ప్రజల గొంతుకను అన్ని చట్టసభల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వినిపించిందని చెప్పారు. సాధించుకున్న తెలంగాణకు సరైన నాయకత్వం కేసీఆర్‌దే అని 2014లో తమ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని చెప్పారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేశామని వెల్లడించారు. తెలంగాణలో సాధించిన ప్రగతిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న ఒక సదుద్దేశంతో పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చి జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా వంటి రాష్ట్రాల్లో బీఆర్ఎస్‌కు అద్భుతమైన స్పందన లభించిందని వెల్లడించారు. అయితే దురదృష్టవశాత్తు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేదని చెప్పారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఏ పనినైనా వదలకుండా ముందుకు తీసుకుపోయిన చరిత్ర గత రెండున్నర దశాబ్దాలలో ప్రజలందరికీ తెలుసన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఒంటపట్టించుకుని ముందుకు నడుస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలందరికీ, తమకు మద్దతుగా నిలబడిన తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం, వారి ఆకాంక్షల కోసం పోరాడిన గులాబీ దండుకు, ప్రాణాలు అర్పించి తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన వందలాదిమంది తెలంగాణ అమరవీరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరికీ రుణపడి ఉంటామని, కేసీఆర్ చూపిస్తున్న బాటలో మరోసారి పూనరంకితం అవుతామని స్పష్టం చేశారు

## దేశంలో ఉగ్రవాదం తుదముట్టించాలి

(మొదటి తరువాయి)

అలాగే దేశంలో ఉగ్రవాదం, నక్సలిజాన్ని నిర్మూలించేందుకు మోదీ పని చేస్తున్నారనీ వివరించారు. అలాగే ప్రదానిగా మన్మోహన్ సింగ్ ఉన్నప్పుడు దేశంలో ఎలా ఉంది, మోదీ ప్రధానిగా ఉన్నప్పుడు దేశంలో పరిస్థితులు ఎలా ఉన్నాయో ఓ సారి ఆలోచించాలని ప్రజలకు ఈ సందర్భంగా సూచించారు. ఇక భారత్‌లో పుల్వామా, యూరీ ఘటనలకు పాక్ దుశ్చర్యలకు పాల్పడితే.. భారత్ మాత్రం సర్జికల్ స్ట్రైక్స్ ద్వారా ఆ దేశానికి జవాబు ఇచ్చిందని ఈ సందర్భంగా అమిత్ షా గుర్తు చేశారు. అలాగే కాంగ్రెస్ పాలనలో భారత్ ఆర్థిక పరిస్థితి 11వ స్థానంలో ఉండేదని.. కానీ మోదీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత భారత్ ఆర్థిక పరిస్థితి 5వ స్థానానికి ఎగబాకిందన్నారు. అదీ కూడా కేవలం 10 ఏళ్లలోనే అని అమిత్ షా గుర్తు చేశారు. ప్రధానిగా మోదీకి మరో అవకాశం ఇస్తే.. భారతదేశాన్ని ప్రపంచంలోనే మూడో అతిపెద్ద శక్తిగా ఆవతరింప చేస్తారని.. అందుకు తాను గ్యారంటీ అని అమిత్ షా స్పష్టం చేశారు.

## కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మేస్థితి లేదు

(మొదటి తరువాయి)

బండి సంజయ్ శనివారం ఉదయాన్నే కరీంనగర్ లోని ఓ కాలేజీ గ్రౌండ్‌లో మార్నింగ్ వాక్ కి వెళ్లారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ చేశారు. 'దేశాన్ని అభివృద్ధి చేసే అభ్యర్థి కాంగ్రెస్ లో ఉన్నారా. కాంగ్రెస్ ను దేశం నమ్మడం లేదు. కనీసం పీఎం అభ్యర్థి ఎవరో కూడా తెలియదు. ఇక్కడ పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ఎక్కడి వారో తెలియదు. అలాంటి వారికి ఓటెలా వేస్తారు. కొండగట్టుకు, వేములవాడకు నిధులు ఇస్తాం అంటే మాజీ సీఎం కేసీఆర్ సహకరించలేదు. కేసీఆర్‌కు వినోద్ ఎందుకు లేఖ రాయలేదు. ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు మూడో స్థానమే. కొన్ని చోట్ల ఆ పార్టీ అభ్యర్థులకు డిపాజిట్లు కూడా దక్కవు. ఎన్నికలు ఉన్నప్పుడే కేసీఆర్ అలారం పెట్టుకుని నిద్ర లేస్తారు' అని సంజయ్ అన్నారు.ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ మోసగించిందని కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ విమర్శించారు. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామన్నారని గుర్తుచేశారు. తమ మేనిఫెస్టో ఖురాన్, బైబిల్, భగవద్గీత అని చెప్పారన్నారు. గతంలో హామీలు నిలబెట్టుకోనందుకే భారాసను ప్రజలు బొందపెట్టారని దుయ్యబట్టారు. మహిళల ఖాతాల్లో రూ.2,500 జమ చేసినట్లు కాంగ్రెస్ ఆధారాలు చూపాలి. ఆసరా పింఛన్లు రూ.4 వేలు, విద్యార్థులకు భరోసా కార్డులు ఇచ్చినట్లు చూపితే పోటీ నుంచి తప్పుకోవడానికి నేను సిద్ధం. నిరూపించలేకపోతే మీరందరూ పోటీ నుంచి వైదొలుగుతారా? ఎల్లుండి(సోమవారం) వరకు నిరూపిస్తే నామినేషన్ విత్ డ్రా చేసుకుంటా. లేదంటే 15 స్థానాల్లో కాంగ్రెస్ పోటీ నుంచి విరమించుకుంటుందా?అని బండి సంజయ్ సవాల్ విసిరారు.

# రిజర్వేషన్లు కల్పించడమే కాంగ్రెస్ ఎజెండా

(మొదటి తరువాయి)

మిత్ షా, జేపీ నడ్డా సమాధానం చెప్పలేదు. ప్రజాస్వామ్య విలువలు, విధానాలకు విరుద్ధంగా వారు వ్యవహరిస్తున్నారుని రేవంత్ మండిపడ్డారు. ఆర్ఎస్ఎస్ మనువాద విధానాన్ని అమలు చేయాలని వారిద్దరూ ప్రయత్నిస్తున్నారు. వివిధ కులాలు, వర్గాలు ఉంటే హిందువులు ఏకతాటి మీదకురారు అనేది భాజపా కుట్ర. రిజర్వేషన్లు రద్దు చేస్తే.. వేర్వేరు కులాలు, వర్గాల ప్రస్తావన లేకుండా పోతుందనేది ఆ పార్టీ ఆలోచన. వచ్చే ఏడాదికి ఆర్ఎస్ఎస్ స్థాపించి వందేళ్లు అవుతుంది. 2025 నాటికి రాజ్యాంగాన్ని మార్చి, రిజర్వేషన్లు రద్దు చేయాలనేది ఆర్ఎస్ఎస్ లక్ష్యం. రాజ్యాంగాన్ని మార్చాలంటే మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం. అందుకే 400 సీట్లలో గెలిపించాలని మోదీ పదే పదే కోరుతున్నారు. భారత్‌ను రిజర్వేషన్ రహిత దేశంగా మార్చాలని మోదీ, అమిత్ షా భావిస్తున్నారని రేవంత్ ఆరోపించారు. రిజర్వేషన్ల రద్దుపై భాజపా, భారాస ఒకే విధానంతో ఉన్నాయి. ఆ రెండు పార్టీలు కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయి. మల్కాజిగిరిలో భాజపాను గెలిపిస్తామని నిన్న భారాస ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. ఆయనపై కేటీఆర్ ఎందుకు చర్యలు తీసుకోలేదు. ఈటలను కేటీఆర్ ఎందుకు విమర్శించడం లేదని ప్రశ్నించారు. ఐదు నియోజకవర్గాల్లో భాజపాకు భారాస మద్దతు ఇస్తోందని నేను చెబుతూనే ఉన్నా. అది నిజమని నిన్న మల్లారెడ్డి మాటలతో స్పష్టమైంది. పదేళ్లపాటు కేసీఆర్ భూములు అమ్ముతుంటే ఈటల రాజేందర్ ఎప్పుడైనా మాట్లాడారా? నేను రుణమాఫీ చేస్తాను అనగానే భూములు అమ్మవద్దని ఈటల కండీషన్లు పెడతున్నారని మండిపడ్డారు. 'మోదీ, అమిత్ షా అన్ని వ్యవస్థలను వాడుకుంటున్నారు. దేశ జనాభా ఆధారంగా కాంగ్రెస్ రిజర్వేషన్లు నిర్ణయించింది. ఆర్ఎస్ఎస్ అనుకూల వర్గాలు రిజర్వేషన్లను వ్యతిరేకించాయి. రిజర్వేషన్లు ఎత్తేసే కుట్ర బీజేపీచేస్తోందని, అయితే రాహుల్ గాంధీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. భారత్‌ను పూర్తి హిందూదేశంగా మార్చబోతున్నారు. రాజ్యాంగాన్ని సైతం మార్చబోతున్నారు అంటూ రేవంత్ వ్యాఖ్యానించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలపై బీజేపీ సర్జికల్ స్ట్రైక్ చేస్తుంది. రాహుల్ గాంధీపై మోదీ, అమిత్ షా అసత్య ఆరోపణలు చేస్తున్నారు. తాళి పుస్తెలు గుంజుకుంటారని మోదీ లాంటి వారు ప్రచారం చేస్తున్నారు. భార్య ఆస్తి పై భర్తకు హక్కు లేదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది.. ఇలాంటి సమయంలో ఆస్తులు గుంజుకుంటారని ఆరోపణలు చేస్తున్నారు. ఆర్ఎస్ ఎస్ విధానాలను బీజేపీ అమలు చేస్తుంది. ఈస్ట్ ఇండియా కంపెనీ విధానాన్ని మోదీ,అమిత్ షా అమలు చేస్తున్నారు. రిజర్వేషన్ల రద్దుపై బీజేపీ అధిష్టానం ఎందుకు మౌనంగా ఉంటుంది. జనాభా లెక్కలు జరిగితేనే రిజర్వేషన్ల పెంపు సాధ్యం అవుతుంది.. అందుకే జనాభా లెక్కలు బీజేపీ ప్రభుత్వం చేయడం లేదని రేవంత్ వ్యాఖ్యానించారు. కిషన్‌రెడ్డి, ఈటల ఎందుకు మాట్లాడడం లేదు.. అన్ని విషయాలు మాట్లాడుతున్న కేసీఆర్ ఈ విషయం గురించి ఎందుకు స్పందించడం లేదు?. రిజర్వేషన్ల విషయంలో కేసీఆర్ తన విధానాన్ని ప్రకటించాలి. వంద రోజులకే మమ్మల్ని దిగిపోవాలని అంటున్న కేసీఆర్.. పదేళ్ల బీజేపీ ప్రభుత్వాన్ని ఎందుకు అనడం లేదని అన్నారు.

# ఉద్యమం చేసి సాధించిన తెలంగాణను కాపాడాం

(మొదటి తరువాయి)



బీఆర్ఎస్ రాజ్యంలో. గద్వాల ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తండ్రి చనిపోయినప్పుడు ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలను హైదరాబాద్‌కు పిలిపించుకుని బస్సులో గద్వాలకు ప్రయాణించాను. వలసలు పోయినా పాలమూరు ఎట్లుందో చూడాలని 200 కి.మీ. బస్సులో వెళ్లాను. చాలా ఆనందం, సంతోష పడ్డాను. వరికోతలు, ధాన్యపు రాశులు చూస్తే ఆనందం కలిగింది. నా పాలమూరు ఇంత బాగైందని సంతోష పడ్డాను అని కేసీఆర్ పేర్కొన్నారు. మొన్న అడ్డగోలు హామీలిచ్చి దుష్ప్రచారాలు చేసి కేవలం ఒకటిన్నర శాతం ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. రైతుబంధు అందరికీ వచ్చిందా..? ప్రతి ఆడబిడ్డకు రూ. 2500 వచ్చాయా.? రుణమాఫీ అయిందా..? తులం బంగారం వచ్చిందా..? అమ్మాయిలకు స్కూటీలు వచ్చాయా..? వరికి రూ. 500 బోనస్ వచ్చిందా..? చివరికి వస్తే ఎండింది ఎండంగ.. ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో పెడితే కొనే దిక్కు లేదు. వానలకు తడిసిపోతుంది తప్ప కొనే దిక్కు లేదు. ఈ ప్రభుత్వం పరిస్థితి ఇది. బీఆర్ఎస్ గవర్నమెంట్‌లో ఒక్క ఏడాదిలోనే కరెంట్ 24 గంటలు ఇచ్చాం. రెప్పపాటు కరెంట్ పోలేదు. కాంగ్రెస్ రాజ్యంలో కరెంట్ పోతుంది. బావుల కాడ తేళ్లు, పాములు కడుతున్నాయి. ఇప్పటి వరకు 225 మంది రైతులు చనిపోయారు. కొందరు ఆత్మహత్య చేసుకున్నారు. కొందరు కరెంట్ షాకులతో, పాములు కరవడంతో చనిపోయారు. ఈ బాధ ఎందుకు వచ్చిందో ఆలోచన చేయండి. కేసీఆర్ పెట్టిన పథకాలు ఇవ్వాలి కదా.. కొత్తగా గడ్డపార పెట్టి తవ్వాల్సిన అవసరం లేదు కదా..? అని కేసీఆర్ ప్రశ్నించారు. సీఎం, మంత్రులు 24 గంటల కరెంట్ ఇస్తున్నాం అంటున్నారు. కానీ రోజుకు పది సార్లు పోతుంది. ఇవాళ శ్రీనివాస్ గౌడ్ ఇంట్లో అన్నం తింటుంటే కరెంట్ పోయింది. కేసీఆర్‌ను ఇబ్బంది పెట్టాలని తీసేశారా అని అడిగాను. ఒక్కసారి కాదు.. రోజుకు పదిసార్లు పోతుందని చెప్పారు. ఇది కాంగ్రెస్ పరిపాలన.. మీరంతా కళ్లారా చూస్తున్నారు. బ్రహ్మాండంగా మిషన్ భగరీథతో ఇంటింటికి నీళ్లు అందించాం. ఇప్పుడు బోర్లు ఎందుకు వేస్తున్నారు..? నీళ్ల ట్యాంకర్లు ఎందుకు వస్తున్నాయి.? బిందెలతో ఆడబిడ్డలు కనిపిస్తున్నారు అని కేసీఆర్ తెలిపారు. మళ్లీ మన ప్రభుత్వమే వస్తది.. ఇందులో ఏం అనుమానం లేదు.. రంది పడాల్సిన అసవరం లేదని కేసీఆర్ తేల్చిచెప్పారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం బలుపును దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. ఇవాళ ఈ రాష్ట్రం ముఖ్యమంత్రి సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారు. కేసీఆర్.. నీ గుడ్లు పీకి గోటీలు ఆడుకుంటా. నీ పేగులు తీసి మెడలు వేసుకుంటా. ఆఖరికి వస్తే నీ ముడ్డి మీద చెడ్డి కూడా గుంజుకుంటా.. ఇది సీఎం మాట్లాడే భాషేనా..? ఇది ధర్మమేనా..? తెలంగాణ సాధించిన వ్యక్తిని, ఇన్నేండ్లు పోరాటం చేసిన వ్యక్తిని, వచ్చిన తెలంగాణను తెల్లగా చేసిన వ్యక్తిని, మంచినీళ్లు, సాగు నీళ్లు, కరెంట్ కోసం తండ్లాడిన వ్యక్తిని.. నన్ను ష్టటుకుని ఇన్ని మాటలు అనొచ్చానా..? ఇది ధర్మమేనా..?ఇదా మన తెలంగాణ గౌరవమా..? అని కేసీఆర్ నిలదీశారు.

# మోడీ గుప్పిట్లో రాజ్యాంగ వ్యవస్థలు

(మొదటి తరువాయి)

మాట్లాడరని మండిపడ్డారు. కెసిఆర్ కనుసన్నల్లోనే ఫోన్ ట్యాపింగ్ జరిగిందని అన్నారు. హనుమకొండలో తన నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 400 సీట్లు గెలవాలని దేశంలోని మీడియా వ్యవస్థను మోదీ తన గుప్పిట్లో పెట్టుకున్నారని పేర్కొన్నారు. ఎన్నికల ప్రసంగంలో హిందువు, ముస్లింలు వేరు, హిందువులు, క్రిష్టియన్లు వేరు అనే విధంగా మోదీ దిగజారి మాట్లాడుతు న్నారని కడియం శ్రీహరి మండిపడ్డారు. రాజ్యాంగాన్ని మారుస్తాం, అంబేద్కర్ సిద్దాంతాల్ని వాదాన్ని అనగదొక్కుతామనే విధంగా మాట్లాడుతున్నారని శ్రీహరి అన్నారు. ఎన్నికలు దేశానికి పరీక్ష సమయమని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. పది సంవత్సరాల పాలనలో దేశంలో దళితులు, ముస్లింలు, క్రిస్టియన్లు, మహిళపై దాడులు పెరిగాయని శ్రీహరి ఆరోపించారు. ఓటు ద్వారా బీజేపీ మతతత్వ వాదాన్ని అడ్డుకోవాలని ఆయన అన్నారు. దేశంలో ఏ వర్గానికి మేలు చేశారో సమగ్ర అభివృద్ధికి చేసిన కార్యక్రమాలు ఏమిటో ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో విద్యాసంస్థలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు అన్ని కాంగ్రెస్ ఏర్పాటు చేయిసినవేనని ఆయన అన్నారు. సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు పది సంవత్సరాలలో 20 కోట్ల ఉద్యగలు ఎక్కడిచ్చారు, ఎవరికిచ్చారో చెప్పాలన్నారు. దేశాన్ని అదానీకి, అంబానీకి తాకట్టు పెడుతున్నారని... పేదల పొట్టగొట్టి అదానీ, అంబానీ పొట్ట నింపారని కడియం శ్రీహరి కీలక వ్యాఖ్యలు చేశారు. ÷లంగాణ ఏర్పాటుకు ప్రధాని మోదీ వ్యతిరేకి అన్నారు. రాష్ట్రంలో ఓట్లు అడిగే నైతిక హక్కు బీజేపీ లేదన్నారు కడియం శ్రీహరి. విభజన చట్టంలో ఉన్న హామీలను అమలు చేయకుండా కక్ష పూరితంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ఎందుకు ఇవ్వలేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. టీఆర్ఎస్ ప్రాంతీయ పార్టీ అని పార్లమెంటు ఎన్నికల్లో ప్రాంతీయ పార్టీలతో పెద్దగా సంబంధాలు ఉన్నాయని జాతీయ పార్టీల మధ్య పోటీ ఉంటుందని కడియం శ్రీహరి అన్నారు.

# ఎన్నికల కోడ్ తరవాత నిరుపేదలకు ఇళ్లు

**-పెద్దపల్లి ప్రచారంలో మంత్రి శ్రీదర్ బాబు వెల్లడి**

తరంగాలు-పెద్దపల్లి,

ఎన్నికల కోడ్ అయిపోగానే అర్హులకు ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. ముత్తారం మండలంలోని పలు గ్రామాల్లో మంత్రి శ్రీధర్ బాబుతో కలిసి పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ తనను ఆశీర్వదించి ఎమ్మెల్యేగా గెలిపించినట్లుగానే వంశీని కూడా గెలిపిస్తే ఇచ్చిన వాగ్దానాలను నెరవేరుస్తానన్నారు. రాజకీయాల్లో సేవ చేయడానికి వచ్చిన గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. పత్తిపాక రిజర్వాయర్ పూర్తి చేయకుంటే 2028 లో ఎలక్షన్లలో నిలబడనని ప్రకటించారు. రుణమాఫీ ఆగస్టు 15 వరకు అమలు చేస్తామంటే హరీశ్ రావు దొంగ నాటకం ఆడుతున్నారని మండిపడ్డారు. అన్ని హామీలు నెరవేర్చితేనే రిజైన్ చేస్తానని మళ్లీ తొండి మాటలు మాట్లాడుతున్నాడని విమర్శించారు. పత్తిపాక రిజర్వాయర్ పూర్తి చేయకుంటే 2028 లో ఎలక్షన్లలో నిలబడనని లక్ష కోట్లతో కట్టిన మేడిగడ్డ కుంగిపోయిందని అవే పైసలను సంక్షేమ పథకాలకు పెడితే పేదలకు లబ్ది చేకూరేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ అనాలోచిత విధానాలతో ప్రజాధనం వృథా అయిందన్నారు. తమను అడిగే నైతిక హక్కు బీఆర్ఎస్ కు లేదన్నారు. కాంగ్రెస్? సంక్షేమ పథకాలు అమలు చూసి భయపడుతున్నారన్నారు. అభివృద్ధిలో ఇప్పటివరకు జస్ట్ ట్రైలర్ మాత్రమే చూపెట్టామని, ముందు ముందు 70ఎంఎంలో చూపిస్తామన్నారు. ప్రజలకు సేవ చేస్తానని నమ్మి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్? తరపున పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా తనను మంత్రి శ్రీధర్? బాబే నిలబెట్టారని వంశీకృష్ణ అన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper

# రఘురాం రెడ్డి భారీ విజయానికి కార్యకర్తలంతా సైనికుల్లా పనిచేయాలి

**-పాలేరు,ఖమ్మం నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో మంత్రులు**
**-పొంగులేటి, తుమ్మల,మాజీ చంద్రశేఖర్**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

ఈ లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. శనివారం నగరంలోని ఎస్ ఆర్ గార్డెన్స్ లో ఖమ్మం, టీ సీ వీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ ముఖ్య నాయకుల సమావేశాల్లో మంత్రులు మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికల్లో 50 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజలకు ఎప్పుడూ రుణపడి ఉంటామని..లోక్ సభ ఎన్నికల్లో రఘు రాం రెడ్డిని ఇంతకు నాలుగు రెట్ల మెజారిటీతో పట్టం కట్టాలని, నేటి మా పదవులు ప్రజల చలువ అని అన్నారు. అధికార మధం, అహంకారం తో విర్రవీగిన బీఆర్ఎస్ పాలకులకు ఓటర్లు చెంప చెల్లుమనిపించారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్ళీ ఇదే జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. తెలగాంణ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ కోసమైనా రాష్ట్రంలోని అన్ని ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ ను గెలిపించుకోవాలని కోరారు. మతోన్మాద బీ జే పీ సర్కారు ను గద్దె దించుదాం అని పిలుపునిచ్చారు. పాలేరు సమావేశానికి మాజీ మంత్రి సంభాని చంద్రశేఖర్ హాజరవగా.. లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. కాంగ్రెస్ విజయానికి ముమ్మర కృషి చేస్తానని సంభానీ ప్రకటించారు. కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మధ్ జావేద్, కాంగ్రెస్ ఖమ్మం రూరల్ మండలాధ్యక్షులు కళ్లెం వెంకట రెడ్డిల అధ్యక్షతన జరిగిన ఈ సమావేశాల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువాళ్ళ దుర్గాప్రసాద్, పీ సీ సీ నుంచి పాలేరు నియోజకవర్గ పరిశీలకులు అశోక్ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు మద్ధినేని స్వర్ణ ణకుమారి, మద్ది శ్రీనివాస రెడ్డి, రామ సహాయం నరేష్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నల్లమల వెంకటేశ్వర రావు, జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, ఎం పీ పీ వజ్జా రమ్య, మంగీలాల్, పలువురు కార్పొరేటర్లు, కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు, సీ పీ ఐ నాయకులు దండి సురేష్, మహ్మద్ మౌలానా, సలాం, జానీ మియా, సీపీఎం నాయకులు యర్రా శ్రీకాంత్, విక్రమ్, జబ్బార్, నవీన్ రెడ్డి, అధిక సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.

ముఖ్యఅతిథిలుగా హాజరైన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర,బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, ఆర్జెసి కృష్ణ, కొండబాల కోటేశ్వర రావు, తదితరులు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పార్టీ జెండాను ఎగరవేశారు. జై తెలంగాణ.. జై బిఆర్ఎస్ అంటు నినాదాలతో హోరెత్తించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి, ఆచార్య జయశంకర్ సార్ విగ్రహాన్నికి నాయకులు, శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన రామ రాజేష్ ఖన్నా



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

రాయపర్తి మండలంలోని బాలాజీ తండా లో అజ్మీర విజయ -మౌనిక రిసెప్షన్ వేడుకకు ఏఐటీయూసీ కౌన్సిల్ మెంబర్ ,నేషనల్ హెల్త్ మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నూకల అంజయ్య వైస్ ప్రెసిడెంట్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మీ తో నడుస్తా అందరికీ అండగా నిలుస్తా

**-కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి**
**-వాకర్లతో కలిసి ప్రచారం షురూ**



**తరంగాలు ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**

అపుడే తెలతెలవారుతుండగా..మెడలో కాంగ్రెస్ కండువా వేసుకుని..అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. వాకర్లతో అడుగులేస్తూ..క్రికెట్ క్రీడాకారులతో కలిసి కాసేపు బ్యాటింగ్ చేసి..ఉత్సాహం నింపారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోయారు రఘు రాం రెడ్డి. సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచార పర్వం మొదలెట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మువ్వా విజయ బాబు, నిరంజన్ రెడ్డి లతో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో కలిసి..ముందుకు నడుస్తూ.. అక్కా, అన్నా అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. హస్తం గుర్తుపై ఓటేసి తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. మైదానంలో క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి, ఇండోర్ షటిల్ కోర్టులో గేమ్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. మైదానం లో సీపీఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి వాకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాసేవకే పోటీ చేస్తున్నానని, అందరికీ అండగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, కార్పొరేటర్లు చావా నారాయణ, మిక్కిలినేని మంజుల నరేందర్, నాయకులు కొత్త సీతారాములు, కొప్పుల చంద్రశేఖర రావు, మద్ది కిషోర్ రెడ్డి, హుస్సేన్, వడ్డెబోయిన శ్రీనివాస్, నెల్లూరు చంద్రయ్య, వాకర్స్ క్లబ్ బాధ్యులు మలీదు నాగేశ్వరరావు, కేతినేని కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం

**- ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్ గారు**
**-హస్తం తోనే దేశంలో మార్పు సాధ్యం...**
**-బలరాం నాయక్ గారిని ఆశీర్వదించండి : ఎమ్మెల్యే మురళి నాయక్ గారు**



**తరంగాలు/మహబూబ్ బాద్**

పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం నెల్లికుదురు మండల మేచరాజుపల్లి గ్రామంలో మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్ ,మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్ ప్రచారం చేసి హస్తం గుర్తుపై ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెల్పిస్తే రాహుల్ గాంధీ గారు ప్రధాని కావడం ఖాయం అని తెలిపారు.అనంతరం ఉపాధి హామి పని దగ్గర వెళ్లి ప్రజల సమస్యలు తెలుసుకొని దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుంది జాతీయ ఉపాధి హామీ కూలీలకు రోజు వారి వేతనం రూ 400 ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా,బ్లాక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు ,నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దేశం సుభిక్షంగా ఉండాలంటే మోడీ ప్రధాని కావాలి"

**-మాజీ ఎమ్మెల్యే,బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్**





**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**

దేశం సుభిక్షంగా ఉండాలంటే నరేంద్ర మోడీ ప్రధాని కావాలని మాజీ ఎమ్మెల్యే,బీజేపీ పార్టీ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి అరూరి రమేష్ అన్నారు. శనివారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా హన్మకొండలోని భద్రకాళి బండ్ లో వాకర్స్ ,బిజెపి నాయకులతో కలిసి అరూరి రమేష్ వాకింగ్ చేస్తూ వారితో మమేకమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల మోడీ పాలనలో దేశం సురక్షితంగా ఉందని అందుకు మరోసారి బిజెపికి ఓటు వేసి దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు.మన వరంగల్ నగరం మరింత అభివృద్ధి చెందాలంటే మీ అమూల్యమైన ఓటును కమలం పువ్వుకు వేసి నిండు మనసుతో ఆశీర్వదించాల కోరారు.ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రభారి మురళీధర్ గౌడ్,జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ రెడ్డి,కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ప్రదీప్ రావు,జెడ్పీ వైస్ చైర్మన్ గజ్జెల శ్రీరాములు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రావుల కిషన్,జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర రావు,తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షుడు యాదగిరి గౌడ్,డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, సంపత్ రెడ్డి,నాయకులు నర్మేట శ్రీనివాస్, అరణ్య రెడ్డి, రాజేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI. TELTEL/2022/83463

# ఈఎస్ఐ ఆసుపత్రికి సొంత భవనం నిర్మించాలి

- పెండింగ్ అద్దె బకాయిలు చెల్లించి రోగులకు వైద్య సేవలు అందించాలి
-ఈఎస్ఐ ఆసుపత్రి ఎదుట సిఐటీయూ ధర్నా




తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
కార్మికులకు వైద్య సేవలనుంచి ఈఎస్ఐ ఆసుపత్రికి సొంత భావన నిర్మించి ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు దబ్బికార్ మల్లేష్ మాట్లాడుతూ మిర్యాలగూడ నియోజవర్గ వ్యాప్తంగా సుమారు 20 వేల మంది కార్మికులు ఉన్నారని వ్యాపార వాణిజ్య పారిశ్రామిక రంగాలలో పనిచేస్తున్నారని చెప్పారు వీరందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జూలకంటి రంగారెడ్డి సహకారంతో ఆయన ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఈఎస్ఐ డిస్పెన్సరీ ఆసుపత్రిని మంజూరు చేయించారని గుర్తు చేశారు. ఈ ఆసుపత్రిలో వేలాదిమంది కార్మికులు వైద్య సేవలు పొందుతున్నారని అద్దె భవనాల్లో కొనసాగడం వల్ల కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గత 19 నెలలుగా భవనం అద్దె చెల్లించకపోవడంతో భవనం యజమాని తాళం వేసి చేయాలని దీనివలన కార్మికులకు వైద్య సేవలు నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ఎన్ఎస్పి క్యాప్ లో అనేక క్వాటర్స్ ఖాళీగా ఉన్నాయని వాటిలో ఈఎస్ఐ ఆసుపత్రిని ఏర్పాటు చేసి సొంత భవనం నిర్మించి కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. ఆసుపత్రిలో అన్ని విభాగాలకు సంబంధించిన వైద్యులను నియమించాలని ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా పెండింగ్లో ఉన్న అద్దె బకాయిలను వెంటనే చెల్లించి ఈఎస్ఐ ఆసుపత్రి డిస్పెన్సరీ కొనసాగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు డాక్టర్ మల్లు గౌతమి రెడ్డి, హమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి, సిపిఎం మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, వినోద్ నాయక్, జన్నయ్య, శ్రీను, దేవయ్య, ఈదయ్య తదితరులు పాల్గొన్నారు.

# డా.శాంతి కృష్ణ ఆచార్యను అభినందించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు




తరంగాలు ప్రతినిధి/హన్మకొండ
ప్రపంచ ప్రఖ్యాత గిన్నిస్ వరల్డ్ రికార్డ్స్ గ్రహీత, సహస్ర మహోత్సవ సమ్రాట్, బతుకమ్మ తల్లి గ్రంథకర్త, విశ్వ కళా విరాట్ డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య ను హనుమకొండ లోని వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు నివాసంలో సన్మానించి అభినందనలు తెలిపారు.డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం పర్వతగిరి మండలం లోని బతుకమ్మ తల్లి జన్మస్థలమైన చౌటపల్లి గ్రామంలో సుమారు 100 కోట్లతో నిర్మించ తలపెట్టిన బతుకమ్మ తల్లి తొలి దేవాలయం నిర్మాణ నిమిత్తమై మే నెలలో అమెరికాలో పర్యటించనున్న వాషింగ్టన్ డిసి వైట్ హౌస్ లో వికాన వారి అంతర్జాతీయ ప్రోగ్రాంలో, డల్లాస్ లో గ్లోబల్ విశ్వకర్మ వారు నిర్వహిస్తున్న కాన్వికేషన్ లో, సియటెల్ లో తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ (టి టి ఏ) వారు నిర్వహిస్తున్న అంతర్జాతీయ మహోత్సవాలలో మరియు తదితర తెలుగువారి కార్యక్రమాలలో పాల్గొని బతుకమ్మ తల్లి విశిష్టత విశ్వవ్యాప్తం గావించనున్నారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు వారి నివాస గృహంలో డాక్టర్ శాంతి కృష్ణ ఆచార్య ని అభినందించి అమెరికా పర్యటన విజయవంతం కావాలని బతుకమ్మ తల్లి తొలి దేవాలయ నిర్మాణం వీలైనంత త్వరలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుటకు అన్ని విధాలుగా తెలంగాణ ప్రభుత్వం సహాయ, సహకారం అందిస్తుందని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చౌటపెల్లి గ్రామ పూర్వ సర్పంచ్ వంగాల వెంకటేశ్వర్లు, వర్ధన్నపేట నియోజకవర్గ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ పార్లమెంట్ సన్నాహ సమావేశం





తరంగాలు/కేసముద్రం
కేసముద్రం మండల కేంద్రంలోని మహబూబాబాద్ పార్లమెంట్ సన్నాహ సమావేశం కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు అధ్యక్షతన శనివారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా, మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, మరియు డి సి సి జిల్లా అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, పాల్గొన్నారు. మొన్న జరిగినటువంటి జన జాతర సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభా అనంతరం పూర్తిస్థాయి నమ్మకంతో పార్టీలో చేరేమన్నారు ముందు ముందు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం యొక్క అభివృద్ధి లో భాగమైతున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మురళి నాయక్ మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి అయినటువంటి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ యొక్క ప్రచార కార్యక్రమాన్ని పలు గ్రామాల్లో తండాల్లో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ యొక్క ఆరు గ్యారెంటీలను కూడా ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి వారి యొక్క నమ్మకాన్ని నిలబెట్టుకున్నామన్నారు , మాట ఇచ్చిన విధంగా ఏదైతే తుక్కుగూడలో ఇచ్చినటువంటి ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేసి ప్రజల్లో ఎంతో గొప్ప ఆదరణను పొందిందని హర్షం వ్యక్తం చేశారు ఈ యొక్క కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల నిరుపేదల ప్రభుత్వమని వ్యాఖ్యానించారు, ఏదైతే పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా ప్రతి కార్యకర్త ప్రతి నాయకుడు కష్టపడి అహంకృషిలా పనిచసి ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క ఎంపీ అభ్యర్థిని గెలిపించవలసిందిగా కోరారు. ఈ యొక్క మహబూబాబాద్ నియోజకవర్గం నుండి ఎంపీ బలరాం నాయక్ ను బారి మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా ఈ యొక్క గెలుపును సోనియా గాంధీ కి మరియు రేవంత్ రెడ్డి కి రాహుల్ గాంధీ కి బహుమతిగా ఇవ్వాలని అక్కడ ఉన్నటువంటి నాయకులను కార్యకర్తలను మరియు ప్రచారంలో పాల్గొన్నటువంటి మహిళల మనులను కోరారు. దేశంలో బిజెపి మత రాజకీయాలను విద్వేష మతకల్లోలాలను సృష్టిస్తూ దేశ ప్రజల మీద భారం విధిస్తూ నిరుద్యోగ యువతను మరింత అతలాకుతలం చేస్తూ వారి యొక్క కక్షపూరితమైన రాజకీయాలకు తగిన బుద్ధి గుణపాఠం చెప్పి ఆ పార్టీనీ భూస్థాపితం చేయాలని వ్యాఖ్యానించారు. ఏ ఒక్క నాయకుడైనా కార్యకర్త అయినా సరే పార్టీకి వ్యతిరేక కార్యకలాపాలు చేపడితే మాత్రం ఉపేక్షించేది లేదని కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు రానున్న రోజుల్లో కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు నాయకుడికి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని వారికి మంచి స్థానం దక్కుతుందని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమానికి సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు అలాగే మండల నాయకులు మండల యూత్ నాయకులు గ్రామ నాయకులు మరియు మహిళా మణులు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు,మాజీ జడ్పిటిసి లు కార్యకర్తలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నాగపురి హాసినిని సన్మానించిన ఎమ్మెల్యే నాగరాజు





తరంగాలు ప్రతినిధి/హన్మకొండ
హనుమకొండ సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు హాసన్ పర్తి మండల పరిధిలోని నాగారం గ్రామానికి చెందిన నాగపురి హాసిని ఇటీవల వెలువడిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో ఇంటర్ బైపీసీలో రాష్ట్రం లో మొదటి ర్యాంకు సాధించిన సందర్భంగా వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన వర్ధన్నపేట నియోజకవర్గం హాసన్పర్తి మండల పరిధి నుంచి స్టేట్ మొదటి స్థానం సంపాదించటం చాలా గర్వ కారణం అని అలాగే రాబోయే రోజుల్లో మరింత ఉన్నంత విద్య కోసం రాష్ట్ర ప్రభుత్వం తరపున నా తరపున అన్ని విధాలుగా సహకరిస్తామని తెలియజేశారు. రాష్ట్ర స్థాయిలో సాధించడానికి కృషి చేసిన గౌతమి జూనియర్ కళాశాల యాజమాన్యానికి సిబ్బందికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# చెక్ పోస్ట్ వద్ద మమ్మరంగా వాహనాలు తనీఖీ




పినపాక/తరంగాలు
పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డులోని ఎన్నికల చెక్ పోస్ట్ వద్ద సిఆర్పిఎఫ్ డి.ఎస్పీ వృశాలి,పోలీసు సిబ్బంది మమ్మరంగా వాహనాలను శనివారం తనిఖీ నిర్వహించారు. మణుగూరు-ఏటూరునాగారం ప్రధాన రహదారి పై రాక,పోకలు సాగించే ప్రతి వాహనాన్ని క్షుణంగా అణువు,అణువున తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఈ వాహన తనిఖీలో సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ వీర రాఘవయ్య,ఎస్.ఎస్.టీం ఆధికారి కోమరం లక్ష్మణరావు, పోలీసు సిబ్బంది,మల్సూరు, లక్ష్మినారయణ,రవి, సిబ్బంది పాల్గొన్నారు.

# మోడీ చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బీజేపీలో చేరిక



తరంగాలు /సంగెం వరంగల్ పార్లమెంట్ పరకాల నియోజకవర్గం గీసుగొండ మండలం కొమ్మాల గ్రామంలో యువత భారతీయ జనతా పార్టీలో నరేంద్ర మోడీ దేశంలో చేస్తున్న అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై యువకులు వివిధ పార్టీల నుండి భారతీయ జనతా పార్టీలో చేరడం జరిగింది వారికి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయచందర్ రెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నిమ్మగడ్డ జాన్ విక్రమ్, నియోజకవర్గ కన్వీనర్ ముల్క ప్రసాద్, మండల ఇంచార్జ్ మోలుగురు శ్రీనివాస్, ఉట్ల రాసుద రెడ్డి, గట్టు నారాయణ రెడ్డి , ఆరకట్ల ప్రవీణ్, బాధవాత్ రమేష్ నాయక్ , కోట శివ , జల్లెల్ల శివ, పాల్గొన్నారు పాల్గొన్నారు పార్టీలో చేరిన వారు తలపెల్లి కుమార స్వామీ, తాళ్లపెల్లి వెంకన్నా, తంగేళ్లపల్లి యశ్వంత్, తంగేళ్లపల్లి రాంప్రసాద్, ఎడ్ల రాజు, గడ్డమీద వినయ్ గౌడ్, మడిషెట్టి రాజు కుమార్, భూక్యా రాజు, గదం లక్మయ్య,చిట్టే సమ్మయ్య విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ అరురి రమేష్ గేలుపుకై కష్టపడి పని చేయాలని కోరారు

## తెలంగాణ బ్రాండ్ అంబాసిడర్ కెసిఆర్

-ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ కుమార్ కు మద్దతుగా ప్రచారం నిర్వహించిన వాకిటి



**తరంగాలు-వనపర్తి**

వనపర్తి జిల్లా శ్రీరంగాపూర్ మండలంలోని నాగసానిపల్లి,వెంకటాపూర్ గ్రామాల్లో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మండల నాయకులతో కలసి కారు గుర్తుకు ఓటేసి ప్రవీణ్ కుమార్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటింటి ప్రచారంలో ప్రజలను కలసి కాంగ్రెస్ చేసిన మోసపూరిత హామీలను వివరించారు. కెసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని అన్నారు. ఉపాధి హామీ కూలీలను కలసిన వాకిటి శ్రీధర్ రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలు రైతు ఋణ మాఫీ,రైతు భీమా,రైతు బంధు,మహిళలకు కళ్యాణ లక్ష్మి, తులం బంగారు,మహిళలకు 2500రూపాయలు,యువతకు నిరుద్యోగ భృతి వంటివి ఏగొట్టారని అందుకే కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయవద్దని కెసిఆర్ అండగా నిలవాలని కోరారు. ఈ కార్య

## కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

-బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ లో భారీ చేరికలు....
-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన
-వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు





**తరంగాలు ప్రతినిధి/హనుమకొండ**

హనుమకొండ సుబేదారిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏకలవ్య చైర్మన్ రాయపురం సాంబయ్య ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నుంచి ఐనవోలు మండల పున్నెల్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల ప్రచార కార్యదర్శి తాండ్ర కోమలత తో పాటు సుమారు 50 మంది వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అదేవిధంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ 43వ డివిజన్ కార్పొరేటర్ ఈదుర్ల అరుణ - విక్టర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్, బీజేపీ పార్టీల నుంచి సుమారు 100 మంది ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి వర్ధన్నపేట శాసనసభ్యులు ,విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని,రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పాత కొత్త అనే విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్య ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. పార్టీలో చేరిన వారు 43వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అక్కపెల్లి సపందన్, కుమార్పల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు కావటి సారయ్య, వినయకాలనీ మహిళ నాయకురాలు అక్కపెల్లి హేమవతి, పారిజాతం, మౌనిక, శ్రీలత, వరలక్ష్మి, భవాని తో సుమారు 100 పార్టీలో చేరటం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమ్మెట మహేందర్ గౌడ్, జిల్లా సేవదళ్ అధ్యక్షుడు మోహన్ గౌడ్, ఐనవోలు కంటెస్టెడ్ జెడ్పిటిసి పోలేపల్లి బుచ్చిరెడ్డి, వరంగల్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క కొమురవెల్లి యాదవ్, డివిజన్ అధ్యక్షుడు చింత ప్రకాష్, సీనియర్ నాయకులు వడ్డేపల్లి ప్రకాష్, మాచర్ల చౌంద్రమౌళి, వినయకాలనీ అధ్యక్షుడు కెలోత్ ప్రసాద్ నాయక్, మన్నే హరీష్,తో పాటు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉట్లపల్లిలో ప్రారంభమైన శిక్షణ తరగతులు

-ఫౌండేషన్ ఇంచార్జి కొత్తపల్లి సైదులు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ మండలం ఉట్లపల్లి గ్రామంలో మేధ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం రోజు కుట్టు మిషన్ మగ్గం బ్యూటిషన్ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆహ్వానితులు, మేధ ఫౌండేషన్ మిర్యాలగూడ ఇంచార్జి దళితరత్న కొత్తపల్లి సైదులు పాల్గొని మాట్లాడుతూ వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో గృహిణులకు అందుబాటులో ఈ శిక్షణ తరగతులు జరుగుతుండడం వారి అదృష్టమని,గ్రామాల్లో మహిళల సమయాభావం, ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మేధా ఫౌండేషన్ వారు తలపెట్టిన ఈ కార్యక్రమం అభినందనీయమని అన్నారు. అలాగే శిక్షణా తరగతుల ట్రైనర్ ఎర్ర వసంత మాట్లాడుతూ గత వారం రోజుల క్రితం ధర్మపురం గ్రామంలో మేధ ఫౌండేషన్ ప్రారంభించిన శిక్షణ తరగతులు గ్రామీణ మహిళలకు చాలా ఉపయోగపడుతున్నాయని వారు అంటున్నారని వసంత అన్నారు. అలాగే పక్క గ్రామాల్లో కూడా మాకు ఇలాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయండి అని వినుతులు వస్తున్నాయని అలాగే,ముఖ్యంగా మహిళలకు ఈ శిక్షణ తరగతులు చాలా ఉపయోగకరంగా ఉంటాయని, ఇలాంటి అవకాశాలను అందిపుచ్చుకోవాలని వారన్నారు. మరియు మేధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వేణుగోపాలచారి మాట్లాడుతూ పట్టణ స్థాయిలో జరిగే శిక్షణ తరగతులకు వెళ్లలేని మహిళలకోసం, వారి ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని గ్రామీణ ప్రాంతాలలో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా ప్రతి స్త్రీ కూడా ఒక తన సంపాదనతో కుటుంబంలో ఉండే ఆర్థిక ఇబ్బందులను అదిగమించేలా ఈ శిక్షణ తరగతులు వారికి ఉపయోగపడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలు చేయడం జరుగుతుందని అన్నారు. సూర్యాపేట ఇన్చార్జ్ శానం సాయినాథ్ మాట్లాడుతూ ప్రతి మహిళ కూడా శక్తివంతంగా తయారు కావాలని ఆ దిశగా అడుగులు వేసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మీద ఫౌండేషన్ వైస్ చైర్మన్ ఇండ్ల నాగేంద్రబాబు, సెక్రటరీ ఉంగరాల వెంకన్న, సభ్యులు ఎల్లయ్య, శిక్షణా పర్యవేక్షకులు వూరే నాగమణి, గ్రామీణ మహిళలు కవిత,పుష్పావతి, ,ప్రభావతి,మాధవి, నాగలక్ష్మి,శ్రీదేవి,మౌనిక,భారతమ్మ,శైలజ, సంధ్య తదితరులు పాల్గొన్నారు

## ఓట్ల కోసం దేవుళ్ల వెంటపడ్డ బిజెపి

-బెజ్జూరు సన్నాహక సభలో సీతక్క విమర్శలు



**తరంగాలు-కొమురంభీం,**

బీజేపీ నేతలు ఓట్ల కోసం దేవుళ్లను రాజకీయ అంశాలుగా మార్చుకుంటున్నారని మంత్రి సీతక్క తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రజల్లో మతచిచ్చు ఏరపడం గొప్పకాదని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలపై సీతక్క తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వివరించారు. జనం నుంచి డబ్బులు వసూల్ చేసి మరి అయోధ్యలో ఆలయం నిర్మించారని గుర్తుచేశారు. దేవుడి సెంటిమెంట్ వల్ల నాలుగు ఓట్లు పడతాయని చూస్తారని విరుచుకుపడ్డారు. బెజ్జూర్‌లో జరిగిన కాంగ్రెస్ సన్నాహక సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై సీతక్క మండిపడ్డారు. ఎన్నికల సమయంలో కేసీఆర్ బయటకు వస్తాడని విమర్శించారు. మిగతా టైమ్‌లో బయటకు రాడని, ప్రజల సమస్యల గురించి పట్టించుకోడని మండిపడ్డారు. ఇప్పుడు కేసీఆర్ బయటకొచ్చి చెప్పే మాటలను ప్రజలు విశ్వసించడం లేదని విరుచుకుపడ్డారు. సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావుపై మంత్రి సీతక్క విమర్శలు గుప్పించారు. బీఆర్ఎస్ పార్టీలో హరీశ్ రావు మరో ఏక్‌నాథ్ షిండే అవుతారని సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ప్రచారంలో కారు జోరు..

-గెలుపు లక్ష్యంగా అప్రమత్తం అయిన నేతలు
-రైతులే ఎజెండగా ప్రణాళికా బద్ధంగా



**తరంగాలు/నిజామాబాద**

లోక్‌సభ ఎన్నికల్లో సత్తా చాటేందుకు బీఆర్ఎస్ ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నది. అసెంబ్లీలో ఓటమితో ఇప్పుడు పార్లమెంటు ఎన్నికల్లో సత్తా చాటాలని చూస్తోంది. నిజామాబాద్, జహీరాబాద్ స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ప్రచార పర్వంలో దూసుకెళు న్నది. పార్టీ అభ్యర్థులు బాజిరెడ్డి గోవర్ధన్, గాలి అనిల్ కుమార్ క్షేత్ర స్థాయిలో విస్తృతంగా పర్యటిస్తున్నారు. కార్యకర్తలతో పాటు ప్రజలను కలుస్తూ ఓట్లు అభ్యర్థిస్తున్నారు. నిజామాబాద్‌లో మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు జీవన్‌రెడ్డి, బిగాల గణెళిశ్‌గుప్తా, పార్టీ ముఖ్య నేతలు ప్రచార బాధ్యతలు చేపట్టారు. అటు జహీరాబాద్ లోక్‌సభ పరిధిలో మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, జాజాల సురేందర్, గంప గోవర్ధన్ తదితరులు పార్టీ శ్రేణులను సమన్వయం చేస్తూ పకడ్బందీగా ప్రచారం చేస్తున్నారు. మరోవైపు, ప్రత్యర్థి పార్టీల ప్రచారానికి దీటుగా ప్రచారం చేస్తున్నా బీజేపీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ ధర్మపురి అర్వింద్‌పై విమర్శలు ఐదు రోజుల్లో పసుపుబోర్డు తెస్తానని బాండు రాసిచ్చి ఐదేండ్ల పాటు మోసం చేశారన్న ఆగ్రహం రైతుల్లో వ్యక్తమవుతున్నది. ఇక జగిత్యాల జిల్లాకు చెందిన కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డికి నిజామాబాద్ జిల్లా నాయకుల నుంచి పూర్తి స్థాయి సహకారం అందడం లేదని పార్టీ వర్గాలే పేర్కొంటున్నాయి. అందుకే ప్రచారం ముమ్మరం చేయలేక పోతున్నారనే వాదన వినిపిస్తున్నది. బిఆర్ఎస్ అధికారంలో ఉండగా కేసీఆర్ నిర్మించిన ప్రాజెక్టులు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో రైతు ఆత్మహత్యలు లేని రాష్ట్రంగా తెలంగాణ అవతరించిందని ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. అయితే రైతులను ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యిందన్నారు. తెలంగాణ దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా మారిందని అన్నారు. ఇది గమనించి తమ పీఠాలకు ఎసరు వస్తుందనే కాంగ్రెస్, బిజెపిల నేతలు ఇష్టం వచ్చినట్లుగా హామీలు ఇచ్చి మాట్లాడుతున్నారని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు వీరికి గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. రానున్న రోజుల్లో బిఆర్ఎస్ పూర్తి ఆధిపత్యంలోకి వస్తుందని అన్నారు.

## కాంగ్రెస్ లో చేరిన బిజెపి నాయకులు



**తరంగాలు-ఆమనగల్లు**

ఆమనగల్లు మండలం రామంతల గేటు వద్ద ఉన్న డీఎంకే ఫంక్షన్ హాల్ లో శనివారం జరిగిన కార్యక్రమంలో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి సమక్షంలో ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన పలువురు బిజెపి నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. జంగారెడ్డి పల్లి గ్రామానికి చెందిన బిజెపి బిజెపి నాయకుడు జంతుక శ్రీశైలం ఆధ్వర్యంలో 50 మంది నాయకులు బిజెపిని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ లో చేరిన జంతిక శ్రీశైలం నాయకులకు కసిరెడ్డి నారాయణరెడ్డి, మల్లు రవి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మానెయ్య, మాజీ కోఆప్షన్ నెంబర్ ఖాదర్ తదితరులు ఉన్నారు.

# తహసిల్దార్ ఆదేశించిన పట్టించుకోని విద్యుత్ శాఖ

-అర్పణపల్లి మన్నెకుంట చెరువు శిఖరం లో అక్రమంగా 100వాట్ల మెగా విద్యుత్ ట్రాన్స్‌ఫర్ ఏర్పాటు
-అక్రమనదారులకు అనుమతులు ఇచ్చిన విద్యుత్ అధికారులు
-కేసముద్రం తహసీల్దార్ నోటీస్ లకు స్పందించని మండల విద్యుత్ అసిస్టెంట్ డివిజన్ అధికారి (ఎడి)






తరంగాలు/కేసముద్రం/
కేసముద్రం మండలంలోని అర్పణపల్లి గ్రామ శివారులో ఉన్న మన్నెకుంట చెరువు లో స్టోన్ క్రషర్ మిల్లు యాజమాన్యం చెరువు శిఖరము లో విద్యుత్ ట్రాన్స్‌ఫర్ ఏర్పాటు చేశారని కేసముద్రం తహసీల్దార్ కు అర్పణ పెల్లి గ్రామానికి చెందిన యూవకుడు పిర్యాదు చేయగా కేసముద్రం తహసీల్దార్ చెరువు శిఖము ను అధికారుల వెంట పరిశీలించి చెరువు శిఖములో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా చెరువు శిఖములోనే నిర్మించినట్టు తాసిల్దార్ నిర్ధారించారు. వెంటనే వారు కేసముద్రం మండల విద్యుత్ అధికారి ఎడి అసిస్టెంట్ డివిజన్ కార్యాలయం కు కేసముద్రం తహసీల్దార్ చెరువు శిఖరము లో విద్యుత్ ట్రాన్స్‌ఫర్ ను తొలగించి విద్యుత్ నిలిపివేయాలని పవర్ కట్ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని, కానీ ఇప్పటివరకు విద్యుత్ అధికారులు అవి ఏమి పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని తెలిపారు. దరఖాస్తు దారుడు విద్యుత్ అధికారి ఏ డి ,ని వివరణ అడగగా నాకు ఎటువంటి సంబంధం లేదని మహబూబాబాద్ జిల్లా ఎస్ సి, డి ఈ, అధికారులు



చెబితే నేను తీసివేస్తా లేకపోతే నేను ట్రాన్స్‌ఫర్ తీయను అని వివరణ ఇచ్చారని ఫిర్యాదుదారులు గ్రామస్తులు తెలిపారు. మన్నెకుంట చెరువు శిఖంలో అక్రమంగా నిర్మించిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను తక్షణమే జిల్లా విద్యుత్ శాఖ అధికారులు స్పందించి శాఖపరమైన చర్యలు చేపట్టి విద్యుత్ నిలిపివేయాలని వారు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే మహిళలకు సముచిత గౌరవం దక్కింది




తరంగాలు-కుత్బుల్లాపూర్
మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ఈరోజు 130-సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని శ్రీకృష్ణ లేఔట్, సుభాష్ నగర్, ఎస్.ఆర్.నాయక్ నగర్, సూరారం కాలనీలలో డివిజన్ కు చెందిన మహిళా నాయకురాలు బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుట్టిన ఆడబిడ్డకు కెసిఆర్ కిట్, వివాహం అయ్యే యువతులకు కళ్యాణ లక్ష్మి, వృద్ధ మహిళలకు ఆసరా పెన్షన్, చట్టసభల్లో 50 శాతం రిజర్వేషన్ వంటి వాటితో మహిళలకు సముచిత గౌరవం అందించిన నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అన్నారు. మన సంక్షేమం కోసం పనిచేసే బిఆర్ఎస్ పార్టీకే మే 13న జరిగే ఎన్నికల్లో భారీ మెజార్టీని అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుభాష్ నగర్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు మంగ, ప్రధాన కార్యదర్శి పద్మావతి, మహిళా నాయకురాలు వరలక్ష్మి, అమృత, పద్మ, నాయకులు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అంతర్యామి సేవ ఫౌండేషన్ ఆర్థిక సహాయం



తరంగాలు/కేసముద్రం/
కేసముద్రం విలేజ్ కి చెందిన కూరగాయలు అమ్ముకుని జీవనం సాగించే ఎస్.కె. అబ్దుల్ అనారోగ్యంతో మరణించగా అదే గ్రామానికి చెందిన అంతర్యామి సేవా ఫౌండేషన్ బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిగించేలా మేమున్నాం అని అండగా నిలిచి, 8000 ల రూపాయలు ఆర్థిక సహాయం అందచేయడం జరిగింది. తమ గ్రామంలోని నిరుపేదలు కాలం చేసినప్పుడు తమ కష్టం లో ఎంతో కొంత చేదోడు వాదోడుగా నిలుస్తూ వారికి తమకి తోచిన సహాయం చేయడం ఎంతో ఆత్మ సంతృప్తినిస్తుంది అని అంతర్యామి సభ్యులు తెలియజేయడం జరిగింది. గ్రామంలో ఇలాంటి సుహృద్భావ వాతావరణం నెలకొల్పి, ఇలాంటి గొప్ప కార్యక్రమంతో ముందుకు వచ్చినందుకు గ్రామస్థులు నిర్వాహకులని ప్రశంశించారు.

## వీధి కుక్కల స్వైర విహారం




తరంగాలు-అచ్చంపేట
నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట మున్సిపల్ పరిధిలో కుక్కల బెడద అధికంగా ఉన్నది రోడ్ల వెంబడి. కాలనీలలో కుక్కలు గుంపులు గుంపులుగా శ్రేయ విహారం చేస్తున్నాయి రోడ్ల వెంబడి వెళ్లే మనుషులపై దాడి చేస్తున్నాయి. పిల్లలు పెద్దలు ముసలి వాళ్లు కుక్కల దాడికి బలవుతున్నారు. పగలు రాత్రి అనకుండా కుక్కలు గుంపులుగా స్వైర విహారం చేస్తూ మనుషులపై దాడికి పాల్పడుతున్నాయి మున్సిపాలిటీ సిబ్బంది కుక్కల బెడదను నివారించడానికిఎన్ని రూపాయలు ఖర్చుపెట్టినా ఫలితం దక్కడం లేదని. కుక్కలను నివారించడంలో విఫలం చెందారని విమర్శలు వస్తున్నాయి. కుక్కల దాడిలో వాహనదారులు. పాదచారులు బెంబేలెత్తుతున్నారు. కుక్కల బెడద నుండి రక్షణ కల్పించాలని పలు కలని ప్రజలు మున్సిపల్ అధికారులను కోరారు. పట్టణంలో కుక్కల బెడదను నివారిస్తామని మొక్కలను పట్టుకుంటామని మున్సిపాలిటీ కమిషనర్ శ్యాంసుందర్ తెలిపారు

## ఇంటింటికి తిరుగుతూ ఇంటింటి ప్రచారం కార్యకర్తలు



తరంగాలు-కుత్బుల్లాపూర్
మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపు కొరకు ఎన్నికల ప్రచారంలో భాగంగా 60 గజాల లో ఇంటింటికి తిరుగుతూ ఇంటింటి ప్రచారం చేస్తున్న 130 డివిజన్ కార్పొరేటర్ హేమలత సురేష్ రెడ్డి మరియు 130 డివిజన్ అధ్యక్షురాలు మంగమ్మ..BRS నాయకులు కార్యకర్తలు తదితరులు ప్రచారం చేయడం జరిగింది..

## కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థుల కే మా పూర్తి మద్దతు

-ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న





తరంగాలు/హైద్రాబాద్
తెలంగాణ రాష్ట్రంలో ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయినా నెల రోజులలోనే సుప్రీంకోర్టులో ఎస్సీ వర్గీకరణ వాదన జరుగుతున్న క్రమంలో సుప్రీంకోర్టుకు సీనియర్ అడ్వకేట్ నీ నియమించి తెలంగాణ నుంచి ఆరోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజ నరసింహ గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ బృందాన్ని పంపించి సుప్రీంకోర్టులో వాదనలు వినిపించి మాదిగలకు మద్దతుగా వాదింపజేసినారు కాంగ్రెస్ ఏర్పడిన నెల రోజులలో ఎస్సి వర్గీకరణ తరహాలో మూడు కార్పొరేషన్లు ప్రకటించడం జరిగింది ప్రధానంగా మాదిగ కులస్తులకు రాజకీయ నామినేటెడ్ పదవులలో సిరిసిల్ల రాజయ్య ని ఫైనాన్స్ కార్పొరేషన్ కు చైర్మన్ గా నియమించడం జరిగింది ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ ని ప్రభుత్వ విప్ గా నియమించడం జరిగింది తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ మెంబర్గా పాల్వాయి రజిని నియమించడం జరిగింది ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గారిని కలిసి మాట్లాడడం జరిగింది దానికి బదులుగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ మాదిగలకు పూర్తి అన్యాయం చేస్తాను పార్లమెంట్ ఎన్నికలు కాగానే రాజ్యసభతో పాటు రెండు ఎమ్మెల్సీ మరియు నామినేటెడ్ పోస్టులలో మాదిగలకు రాజకీయ అవకాశం కల్పిస్తా అన్నారు నా మాట నమ్మండి మీ ప్రజలకు చెప్పండి అని ముఖ్యమంత్రి స్వయంగా ఎమ్మార్పీఎస్ బృందంతో మాట్లాడడం జరిగింది ముఖ్యమంత్రి ఎనమల రేవంత్ రెడ్డి గారి పైన మాకు పూర్తి విశ్వాసం నమ్మకం ఉన్నందున ఈ పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకే మా సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ ప్రతి పార్లమెంటు స్థాయిలో గల మాదిగ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకే ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మాదిగ జాతికి పిలుపునిచ్చారు కేంద్రంలో మోడీ ఎస్సీ వర్గీకరణ పట్ల ఎంత నిర్లక్ష్యం చేశారు ఎస్సీలను ఏ బి సి డి లు లుగా విభజించితే ఎవరికి నష్టం వాటిల్లదు మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ చేస్తాము అని గత పది సంవత్సరాలుగా కాలయాపన చేశారు అనేక చట్టాలను మార్చి పరిష్కరించుకున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఎస్సీ వర్గీకరణ పై మాత్రం నిర్లక్ష్యం చేశారు మీ బరితెగింపు మాటలకు 10 సంవత్సరాలుగా మాదిగలను మోసం చేసావు ఇక కమిటీలతో కాలయాపన చేయడం ఇక తగదు బిజెపి అభ్యర్థులను మాదిగ ప్రజలారా సామాజిక స్పృహతో ఆలోచించండి మీ ఓటు చాలా అమూల్యమైనది ఈ మతోన్మాదులకు ఓటు వేసి మన ప్రాణాలు మనమే తీసుకుంటున్నాం మన అక్క చెల్లెలకు ఆడపడుచులకు దళిత గిరిజనులకు రక్షణ కరువై దిక్కుతోచని పరిస్థితులలో ఉన్నాం అందుకే మనలను ఆదరించే పార్టీ కాంగ్రెస్ పార్టీ మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ ప్రజలకు రక్షణ ఉంటుందని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు ఓటు వేద్దాం రాహుల్ గాంధీ నాయకత్వం బలపరుద్దాం గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ప్రత్యేకంగా మాదిగల వారి రాజకీయ అభివృద్ధి సంక్షేమం పట్ల ఉన్నతస్థాయి అధికారుల పట్ల వివక్ష చూపించి అవమానించింది ఎస్సీ సబ్ ప్లాన్ డెవలప్మెంట్ శాఖలో ఎస్సీల కొరకు కోట్ల రూపాయలు ఉన్న ఎస్సీల అభివృద్ధి కోసం ఏ రోజు కూడా పనిచేయలేదు టీవీ మరియు పత్రికల కోసం కోట్ల రూపాయలను దళితుల అభివృద్ధి కోసమేనని ప్రకటనలకే పరిమితం చేశారు పది సంవత్సరాల పాలనలో కెసిఆర్ నియంత పాలన చేశాడు హిట్లర్ల పరిపాలించాడు ఈ నియంతలను మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో లక్షలాది మంది మాదిగలు ఒక్కటై కేసిఆర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓట్లు వేసి తన్ని తరిమేసి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చుకున్నారు మాదిగ మాదిగ ఉపకులాల ప్రజలకు తెలియజేయునది ఏమనగా రాష్ట్రంలో ఉన్న టిఆర్ఎస్ కేంద్రంలో బిజెపి లను బొంద పెట్టండి చేయి చేయి కలుపుదాం చేయి గుర్తుకే ఓటేద్దాం అని మేడి పాపయ్య పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేదాసి మోహన్ ఎమ్మార్పీఎస్ దక్షిణ తెలంగాణ అధ్యక్షుడు మల్లె పోగు శ్రీనివాస్ కోర్ కమిటీ సభ్యులు పులిజాల గెలువయ్య రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు కోర్ కమిటీ సభ్యులు చిన్నగల్ల యాదయ్య జీడి నరసింహ గంట సుదర్శన్ ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి నాగారం బాబు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంచాల యాదగిరి అందే రుక్కమ్మ కోత్వాల్దార్ కృష్ణ కోయిర్ లాజర్ బీమ్ రవి కిరణ్ శంకర్ లక్ష్మణ్ యాదమ్మ తదితరులు పాల్గొన్నారు

## మీ తో నడుస్తా.. అందరికీ అండగా నిలుస్తా..

-పటేల్ స్టేడియంలో వాకర్లతో కలిసి ప్రచారం
-కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘురాం రెడ్డి

తరంగాలు-ఖమ్మం
అపుడే తెలతెలవారుతుండగా..మెడలో కాంగ్రెస్ కండువా వేసుకుని..అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. వాకర్లతో అడుగులేస్తూ..క్రికెట్ క్రీడాకారులతో కలిసి కాసేపు బ్యాటింగ్ చేసి..ఉత్సాహం నింపారు. ప్రచారంలో తనదైన శైలిలో దూసుకుపోయారు రఘురాంరెడ్డి. సీపీఐ, సీపీఎం బలపర్చిన కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం 6 గంటల నుంచే ప్రచార పర్వం మొదలెట్టారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ల దుర్గాప్రసాద్, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, మువ్వా విజయ బాబు, నిరంజన్ రెడ్డి లతో కలిసి నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియానికి చేరుకున్నారు. అక్కడ వాకింగ్ చేస్తున్న వారితో కలిసి ..ముందుకు నడుస్తూ.. అక్కా, అన్నా అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ.. హస్తం గుర్తుపై ఓటేసి.. తనను భారీ మెజారిటీ తో గెలిపించాలని అభ్యర్థించారు. మైదానంలో క్రీడాకారులతో కలిసి కాసేపు క్రికెట్ ఆడి, ఇండోర్



షటిల్ కోర్టులో గేమ్ ఆడి అందరినీ ఉత్సాహ పరిచారు. మైదానం లో సీపీఎం సీనియర్ నాయకులు పొన్నం వెంకటేశ్వర్లు, సుబ్బారావు తదితరులు ఆయన్ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రఘురాం రెడ్డి వాకర్లను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజాసేవకే పోటీ చేస్తున్నానని, అందరికీ అండగా ఉండాలని అభయమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నగర అధ్యక్షులు మొహమ్మద్ జావిద్, కార్పొరేటర్లు చావా నారాయణ, మిక్కిలినేని మంజుల నరేందర్, నాయకులు కొత్త సీతారాములు, కొప్పుల చంద్రశేఖర రావు, మద్ది కిషోర్ రెడ్డి,

# రేపు జిల్లా కేంద్రంలో ఓటర్ అవగాహన ర్యాలీ

తరంగాలు-వనపర్తి



ప్రతి ఓటరుకు తన బాధ్యతలను గుర్తుచేయడానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచనల మేరకు వనపర్తి జిల్లా కేంద్రం లో మెగా ర్యాలి నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. ఏప్రిల్ 29వ తేదీన సాయంత్రం 5.30 నుండి దాదాపు 5000 మందితో మెగా ర్యాలీ నిర్వహించేందుకు అనుసరించాల్సిన వ్యూహం పై శనివారం ఉదయం తన ఛాంబర్ లో అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం సాయంత్రం 5.30 గంటలకు మూడు ప్రాంతాల నుండి ఏక కాలంలో 3 ర్యాలీలు ఏర్పాటు చేయాలని మూడు ర్యాలీలు సాయంత్రం 6.00 గంటలకు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో కలిసే విధంగా ప్రణాళికలు చేయాలన్నారు. ప్రభుత్వ బాలుర పాటశాల మైదానం నుండి ఒక ర్యాలీ, ఆర్డీఓ కార్యాలయ ప్రాంగణం నుండి ఒక ర్యాలీ, టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణం నుండి మరో ర్యాలీ ఉండే విధంగా ప్రణాళికలు చేసుకోవాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖలు వాటికి సంబంధించిన సిబ్బంది, లబ్ధిదారులతో ఈ మెగా ర్యాలీ నిర్వహించాలని సూచించారు. ఒక్కో ర్యాలీలో కనీసం 2000 మంది ఉండాలని ఆయా శాఖలకు సంబంధించిన సిబ్బంది, లబ్ధిదారులు వారి వారి సంప్రదాయ వేషధారణతో ర్యాలీ లో హాజరు కావాలని సూచించారు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఓటరు రాజ్యాంగం ద్వారా కల్పించిన ఓటు హక్కును విధిగా వినియోగించుకోవాలని అదే సమయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వచ్ఛందంగా తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేసి పారదర్శక ఎన్నికల నిర్వహణకు సహకరించే విధంగా ప్రజలను అవగాహన కల్పించాలనేది ర్యాలీ ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఇప్పటికే అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, ఏప్రిల్, 29వ తేదీన ఓటరు చైతన్య శోభాయాత్ర పేరుతో మెగా ర్యాలిని ఏర్పాటు చేయాలని సూచించారు. ఇందుకు ఆయా శాఖల ఉన్నతాధికారులకు వారి శాఖల సిబ్బందితో పాటు లబ్ధిదారుల సమీకరణ కై బాధ్యతలను అప్పగించాం ర్యాలీకి రోడ్డు భద్రత బందోబస్తు చేయాల్సిందిగా డిఎస్పీ వెంకటేశ్వర్లు ను సూచించారు. కనీస మౌలిక వసతుల ఏర్పాటు కొరకు మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. కవులు కళాకారులు, యువత, స్వచ్ఛంద సంస్థలు ఈ ఓటరు చైతన్య శోభాయాత్ర లో స్వచ్ఛందంగా పాల్గొని తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులందరూ పాల్గొన్నారు.

# మోపూరిత కాంగ్రెస్‌ను గద్దె దించేవరకు పోరు

## -ఆవిర్భావ సభలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి



తరంగాలు-నల్లగొండ,

బీఆర్ఎస్ పార్టీ మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టబోతున్నదని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. మోసపూరిత హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని, ప్రజల గోసకు కారణమైన ఈ ప్రభుత్వాన్ని గద్దె దించేవరకు ప్రజల పక్షాన బీఆర్ఎస్ పోరాడుతూనే ఉంటుందని చెప్పారు. చావునోట్లో తలపెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్‌కు పిల్ల మూకలు ఓ లెక్క కాదన్నారు. నల్లగొండలో పార్టీ నాయకులు కోటిరెడ్డి, కంచర్ల కృష్ణారెడ్డి, కంచర్ల భూపాల్ రెడ్డి, రవీంద్ర నాయక్‌తో కాలిసి బీఆర్‌పార్టీ ఆవిర్భావ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ కోసం అలుపెరగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించామన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఆకలి చావులు, ఆత్మహత్యలు పెరిగాయని చెప్పారు. ప్రజలు పాధి కోసం మళ్లీ విదేశాల బాట పట్టాల్సి వచ్చిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండిందని తెలిపారు. కానీ కాంగ్రెస్ సర్కార్‌లో పచ్చని పంటలతో కలకలలాడే భూములు బీడుగా మారాయని విమర్శించారు. పదేండ్లు అద్భుతంగా నిర్మించిన తెలంగాణను మూడు నెలల్లోనే కుప్పకూల్చారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కోమటిరెడ్డి బ్రదర్స్ తమ జీవితంలో నిజాలు మాట్లాడలేదని ఫైర్ అయ్యారు.

# కోమటిరెడ్డిది కోడి దిమాక్

**-హరీష్ రావుపై విమర్శల్లో పసలేదు**
**-మండిపడ్డ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

తరంగాలు-కరీంనగర్



తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి కోడికున్న దిమాక్ కూడా లేదు అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. హౌవులా పనులు అయినా.. వాహలా పనులు అయినా కోమటిరెడ్డితోనే సాధ్యమవుతాయని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హరీశ్‌రావును విమర్శించిన తీరు చాలా బాధాకరమన్నారు. కోమటిరెడ్డి మంత్రి కాగానే కండకావరం పెరిగింది. మంత్రిలాగా మాట్లాడుతలేదు.. మూర్ఖుడిలా మాట్లాడుతున్నాడు. ఆయన మానసిక పరిస్థితి బాగా లేదనిపిస్తుంది. మందు తాగి ప్రెస్ మీట్ పెట్టి హరీశ్‌రావును తిడుతున్నాడు. ఈ రాష్ట్ర మంత్రి వర్గంలోనే స్టబెక్ట్ లేని సన్నాసి కోమటిరెడ్డి. ఆయన ఒక జోకర్, బ్రోకర్, తాగుబోతు. జూనియర్ అయిన రేవంత్ రెడ్డి కింద పని చేయడం సిగ్గు అనిపిస్తలేదా..? అని పాడి కౌశిక్ రెడ్డి నిలదీశారు. ఆ దేవుడు కోడికున్న దిమాక్ కూడా కోమటిరెడ్డికి ఇవ్వలేదు. ఆయన మాట్లాడే తీరు, భాష బాగాలేదు. ఏం మాట్లాడుతాడో కూడా తెల్వదు. పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేస్తామన్న రేవంత్ రెడ్డి.. రాజీనామా లేఖ ఎందుకు ఇవ్వడం లేదు. ఆయన మీద ఆయనకే నమ్మకం లేదా..? లుచ్చా మాటలు చెప్పాలి.. ఓట్లు దండుకోవాలనేది రేవంత్ ఎ÷-లాన్. రేవంత్ మీద నమ్మకం లేకనే హరీశ్ సవాల్ విసిరిండు. రేవంత్‌ను నమ్మే స్థితిలో ప్రజలు లేరు. ఆరు గ్యారెంటీలు అమలు చేశానని అసెంబ్లీలో, పలు బహిరంగ సభల్లో రేవంత్ రెడ్డి చెప్పారు. కానీ ఇది అబద్ధం. కర్ర కాల్చి వాత పెడితేనే కాంగ్రెస్ హామీలన్నీ అమలు అవుతాయన్నారు కౌశిక్ రెడ్డి. కోమటిరెడ్డికి సవాల్ విసరుతున్నా.. మీరు ఏ ఫార్మాట్‌లో అడిగితే ఆ ఫార్మాట్‌లో హరీశ్‌రావుతో రాజీనామా చేయిస్తా.. ఆ బాధ్యత నాది. మరి నువ్వు రేవంత్ రెడ్డిని కూడా అదే ఫార్మాట్‌లో రాజీనామా చేయించే బాధ్యత తీసుకుంటావా..? ఈ సవాల్‌ను స్వీకరించేందుకు రెడీగా ఉన్నావా..? రాజీనామా లేఖను ఇచ్చిన తర్వాతనే ఓట్లు అడగాలి. లేకుంటే ఓట్లు అడగొద్దు. తెలంగాణ ప్రజలారా.. రేవంత్ మాటలు విని అసెంబ్లీ ఎన్నికల్లో మోసపోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో కూడా మోసపోవద్దు అని పాడి కౌశిక్ రెడ్డి సూచించారు.

# మాధవీలత స్ట్రాంగ్ విమెన్

## -రేణూదేశాయ్ కాంప్లిమెంట్



తరంగాలు-హైదరాబాద్,

హైదరాబాద్ పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి మాధవీలత కొంపెల్ల స్ట్రాంగ్ వుమెన్ అని నటి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ మాజీ భార్య రేణుదేశాయ్ తన ఇన్‌స్టాగ్రామ్‌లో పేర్కొంది. ఈ పోస్టు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. మాధవీలత ఫొటోను షేర్ చేస్తూ చాలా రోజుల తర్వాత బలమైన మహిళలను చూశారని ఆమె కోట్‌చేశారు. ఈ పోస్టు పెట్టడానికి తాను ఎవరి దగ్గర ప్యాకేజీ తీసుకోలేదని కూడా పేర్కొన్నారు. 'నాకు అనిపించిన భావనను అందరికీ చెప్పాలని భావించాను' అని ఆమె పోస్టు పెట్టారు.

# ప్రభుత్వ అధికారులు ఉన్నది ప్రజల సమస్యలు తీర్చడానికే

**-తాగునీటి సమస్య ఉంటే వెంటనే స్పందించాలి**
**- ఎంపీఓ వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణ**

పినపాక /తరంగాలు





ప్రస్తుతం వేసవిని దృష్టిలో ఉంచుకొని అన్ని గ్రామ పంచాయతీలలో తాగునీటి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించాలని , అశ్రద్ధ వహిస్తే చర్యలు తప్పవని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. శనివారం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ విజయకృష్ణతో కలిసి పినపాక మండలం జగ్గారం, వెంకటరావుపేట, పాండురంగాపురం, దుగినేపల్లి, ఏడూళ్ళ . బయ్యారం గ్రామపంచాయతీలలో ఆయన పర్యటించారు.గ్రామస్తుల నుండి తాగునీటి సమస్య వస్తుందని ఫిర్యాదు వస్తే వెంటనే స్పందించాలని సెక్రటరీలకు సూచించారు. దుగినేపల్లి బ్రిడ్జి గుంపు ప్రాంతంలో, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సమీపంలో తాగునీటి సమస్య ఉందని గ్రామస్తులు తెలపగానే వెంటనే స్పందించి ఆ ప్రాంతానికి వెళ్లారు. సమస్య ఉందని తెలిపిన స్పందించని గ్రామపంచాయతీ సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యపై వెంటనే స్పందించాలన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇళ్ల ప్రాంతంలో ప్రజలతో మాట్లాడి సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. కచ్చితంగా తాగునీరు అందించే ప్రయత్నం చేస్తామని తెలియజేశారు. పాండురంగాపురం గ్రామపంచాయతీలో వెంటనే తాగునీటి సమస్యను పరిష్కరించారు. జగ్గారం, ఏడూళ్ళ బయ్యారం గ్రామపంచాయతీ పోతిరెడ్డిపల్లి, రాయి గూడెం గ్రామాలలో రెండు రోజుల్లో తాగునీటి సమస్య తీరుస్తామన్నారు. ప్రభుత్వ అధికారులు ఉన్నది ప్రజలకు పని చేయడానికి, ప్రజా సమస్యలు తీర్చడానికే అన్నారు. గ్రామాల్లో తాగునీటి సమస్య ఉంటే నేరుగా సెక్రటరీలకు గాని తనకు గాని తెలపాలన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం 23 గ్రామ పంచాయతీలలో తాగునీటి సమస్య లేకుండా చూస్తున్నామని తెలియజేశారు. ఆఫీసులో కూర్చుని పని చేసే అధికారిని చూసాము కానీ స్వయంగా రోడ్లపై తిరుగుతూ ప్రజా సమస్యలు తెలుసుకొని తీర్చే అధికారిని చూస్తున్నామంటూ ప్రజలు ఎంపీను కొనియాడు తున్నారు . ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు జైపాల్ రెడ్డి, చంద్రకుమార్, అనూష, నాగిని, గ్రామస్తులు ఈశ్వర్, బోడ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మార్నింగ్ వాక్ చేస్తూ తూడి మేఘా రెడ్డి ఎన్నికల ప్రచారం

## -పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు నందిమల్ల చంద్రమౌళి




తరంగాలు-వనపర్తి

వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి శుభోదయం కార్యక్రమంలో భాగంగా మార్నింగ్ వాక్ చేస్తూ శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని ఐదో వార్డు ఇందిరా కాలనీ లో నాగర్ కర్నూల్ పార్లమెంటు కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి తరపున ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కాలనీవాసులతో మమేకమై వార్డులో తిరుగుతూ వారు అడిగిన ప్రశ్నలకు, సమస్యలకు సమాధానాలు ఇస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. ఇందిరమ్మ ఇండ్లను, కొత్త పెన్షన్లను ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత అర్హులకు జూన్ లో వచ్చే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను ఎలా గెలిపించారో మల్లు రవిని కూడా భారీ మెజారిటీతో గెలిపించాలని కాలనీవాసులను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చీర్ల చందర్, లక్కాకుల సతీష్, మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, నందిమల్ల చంద్రమౌళి, స్థానిక కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాలకు ఇబ్బందులు

**-మాయమాటలతో అధికారంలోకి వచ్చారు**
**-అవిర్భావ సభలో ఎమ్మెల్యే హరీష్ రావు**

తరంగాలు-సిద్దిపేట,



కాంగ్రెస్ పాలనలో అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. మాయమాటలు చెప్పి ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడం లేదన్నారు. తెలంగాణకు నష్టం జరిగిన ప్రతిసారి బీఆర్ఎస్ ప్రజల పక్షాన పోరాటం చేసిందని చెప్పారు. ఒక్కడితో మొదలైన బీఆర్ఎస్ ప్రస్థానం ఉధృతమై ఉప్పెనగా మారి స్వరాష్ట్ర కలను సాకారం చేసిందని సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. తెలంగాణ భావజాల వ్యాప్తి చేసి ప్రజలను కేసీఆర్ చైతన్యపరిచారని తెలిపారు. అంగబలం, అర్ధబలం కలిగిన ఆంధ్ర నాయకత్వాలను ఎదిరించి నిలబడ్డారని చెప్పారు. తెలంగాణ వాదాన్ని అణిచవేయాలన్న ప్రతిసారి ఉద్యమం మరింత ఉధృతం చేశారన్నారు. తన పదవులను గడ్డిపోచలుగా వదిలేసి ప్రజల్లో చర్చపెట్టి తెలంగాణ వాదాన్ని గెలిపించారన్నారు. జలదృశ్యం నుంచి జన దృశ్యంగా మారిన పరిణామంలో ఎన్నో ఎత్తుపల్లాలు, ఒడిదుడుకులు, అణచివేతలు, అనుమానాలు ఎదురయ్యాయని గుర్తుచేసుకున్నారు. బీఆర్ఎస్ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రజలు, పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాకాంక్షలు తెలిపారు. 23 ఏండ్ల సుదీర్ఘ ప్రయాణంలో కేసీఆర్ ఎన్నడూ ఎత్తిన జెండా దించలేదని, పట్టిన పట్టును విడువలేదని చెప్పారు. గులాబీ జెండానే గులాంగిరీని అంతం చేసి తెలంగాణను తెచ్చిపెట్టిందని వెల్లడించారు. పదేండ్ల పాలనలో ప్రజలకు అద్భుతమైన ప్రగతి ఫలాలు అందించిందన్నారు. ఈ ఘనత ముమ్మాటికీ గులాబీ జెండాదేనని చెప్పారు.



# రామాయణంపై నెటిజన్ల అత్యుత్సాహం

ఆలులేదు..చూలూ లేదన్న సామెత లాగా ఇప్పుడు రామాయణం సినిమా కథ నడిపించేస్తున్నారు. రణబీర్‌కపూర్, సాయిపల్లవి ప్రధాన పాత్రల్లో నటిస్తున్న 'రామాయణ' సినిమా షూటింగ్ ఇటీవలే ముంబయిలో మొదలైందన్న విషయం నిర్మాతలకే తెలియదు. కానీ షూటింగ్ ప్రారంభం అయినట్లు సోషల్ మీడియాలో షేక్ చేస్తున్నారు. ఈ చిత్రంలో సీతారాముల పాత్రల్లో సాయిపల్లవి, రణబీర్‌కపూర్ నటిస్తుండగా, రావణాసురుడి పాత్రను కన్నడ అగ్ర హీరో యష్ పోషిస్తున్నారు. నితీష్ తివారి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాపై దేశవ్యాప్తంగా అంచనాలున్నాయి. ఇదిలావుండగా రావణుడి పాత్ర కోసం యష్ ఇప్పటి నుంచే కసరత్తులు చేస్తున్నట్లు తెలిసింది. కాస్త భారీకాయంతో కనిపించేందుకు ఆయన 20 కిలోల బరువు పెరగాలని నిర్ణయించుకున్నారట. ఇప్పటికే ఈ దిశగా ఆయన ప్రయత్నాలు మొదలు పెట్టారని అంటున్నారు. ప్రస్తుతం యష్ 'టాక్సిక్' అనే చిత్రంలో నటిస్తున్నారు. ఇది పూర్తయిన తర్వాతే ఆయన 'రామాయణ' సెట్‌లోకి అడుగుపెట్టబోతున్నారు. ప్రస్తుతం ముంబయిలో వేసిన అయోధ్య సెట్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరుగుతున్నది. సాయిపల్లవి జూన్‌లో షూటింగ్‌లో జాయిన్ కానుంది.

# ఆరోగ్యానికే తొలి ప్రాధాన్యం అన్న సమంత



స్టార్ హీరోయిన్ సమంత తాజాగా తన అభిమానుల గురించి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకుంది. ఇంతమంది అభిమానులను సొంతం చేసుకోవడం చిన్న విషయం కాదని చెప్పుకొచ్చింది. తన మాటను గౌరవించే అభిమానులు ఉండటం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపింది. ఇక తన అభిమానుల్లో చాలామందికి వినోదం, ఫ్యాషన్, మేకప్‌పై ఆసక్తి ఎక్కువ ఉంటుందని పేర్కొంది. వారిని చూసి ఎన్నో విషయాలపై తన అభిప్రాయాన్ని మార్చుకున్నానని, కొత్త అంశాలపై అవగాహన వచ్చినట్లు తెలిపింది. తన మాటలు కొద్దిమందిపై ప్రభావం చూపినా తనకు ఆనందమేనని పేర్కొంది. వీటి ద్వారా కొంతమంది లో అయినా మార్పు తీసుకురాగలిగితే అంతకు మించి తానేం కోరుకోను అంటూ చెప్పుకొచ్చింది. ఇక తన మనసుకు నచ్చిందే చేస్తానని సమంత ఈ సందర్భంగా స్పష్టం చేసింది. ఏ నిర్ణయం తీసుకున్నా అది సరైనదా.. కాదా, అని ఒకటికి రెండు సార్లు ఆలోచిస్తానని తెలిపింది. మానసికంగా ప్రశాంతంగా లేకపోతే శారీరకంగా కూడా ఫిట్‌గా ఉండలేదని పేర్కొంది. అందుకే తానెప్పుడూ మెంటల్ హెల్త్‌కు ప్రాధాన్యత నిస్తానని వెల్లడించింది. అందుకోసం అవసరమైన వ్యాయామాలు కూడా చేస్తుంటానని వివరించింది.


# ప్రేమబంధానికి శృతి గుడ్‌బై



అగ్ర కథానాయిక శృతిహాసన్ తన ప్రేమబంధానికి గుడ్‌బై చెప్పిందా? అంటే ఔననే అంటున్నాయి ముంబయి సినీ వర్గాలు. డూడుల్ ఆర్టిస్టు శాంతను హజారికాతో ఈ భామ కొంతకాలంగా ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. తన లవ్‌స్టోర్‌పై శృతిహాసన్ బహిరంగంగా ఎప్పుడూ స్పందించనప్పటికీ.. ప్రియుడితో తీయించుకున్న ఫొటోలను తరచుగా సోషల్‌మీడియాలో పోస్ట్ చేసేది. ఈ జంట ముంబయిలో సహజీవనం సాగిస్తున్నారనే వార్తలు కూడా వచ్చాయి. తాజా సమాచారం ప్రకారం ఈ జంట విడిపోయినట్లు తెలిసింది. వ్యక్తిగత కారణాల వల్ల విడిపోయారని, పరస్పర అంగీకారంతోనే తమ బంధానికి గుడ్‌బై చెప్పుకున్నారని వార్తలొస్తున్నాయి. ఈ ప్రచారానికి బలం చేకూరుస్తూ ఈ ప్రేమజంట సోషల్‌మీడియాలో ఒకరినొకరు అన్‌ఫాలో అయ్యారు. 'ఈ ప్రయాణంలో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నా. ఇతరులనూ అర్థం చేసుకున్నా' అంటూ శృతిహాసన్ పెట్టిన పోస్ట్ కూడా వారి బ్రేకప్‌ను నిర్ధారిస్తున్నదని ఆమె అభిమానులు అంటున్నారు. అయితే ఈ వార్తల్లో నిజానిజాలేమిటో తెలియాలంటే ప్రేమికులిద్దరిలో ఎవరో ఒకరు స్పందించాల్సిందేనని అభిమానులు అనుకుంటున్నారు. ఇక కెరీర్‌పరంగా శృతిహాసన్ వరుస విజయాలతో దూసుకుపోతున్నది. ప్రస్తుతం డెకాయిట్, చెన్నై స్టోరీ చిత్రాల్లో శృతిహాసన్ నటిస్తున్నది.



# ఓటిటిలోకి వస్తున్న మంజుమ్మల్ బాయ్స్'




మలయాళ చిత్రసీమలో సంచలనం సృష్టించిన చిత్రం 'మంజుమ్మల్ బాయ్స్' ఇటీవల విడుదలైన ఈ థ్రిల్లర్ తెలుగులోనూ మంచి టాక్ తెచ్చుకుంది. ఇప్పుడీ చిత్రం ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు రెడీ అయింది. డిస్నీ హాట్‌స్టార్ వేదికగా మే5 నుంచి స్ట్రీమింగ్ కానుంది. 2006లో జరిగిన వాస్తవ సంఘటనలను ఆధారంగా చేసుకుని దర్శకుడు చిదంబరం ఈ చిత్రాన్ని తెరకెక్కించారు. సౌబిన్ షహీర్, గణపతి, ఖలీద్ రెహమాన్, శ్రీనాథ్‌భాసి, షా జార్జ్ మరియన్, లాల్ జూనియర్ కీలక పాత్రల్లో నటించారు. కేరళలోని కొచ్చికి చెందిన కుట్టన్ , స్షుభాష్ (శ్రీనాథ్)తో పాటు ?స్నహితులందరూ సొంత ఊళ్లోనే చిన్నాచితకా ఉద్యోగాలు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. ఈ గ్యాంగ్‌కు మంజుమ్మల్ బాయ్స్ పేరుతో ఓ అసోసియేషన్ ఉంటుంది. వీరంతా కలిసి ఓసారి కొడైకెనాల్ టూర్‌కు వెళ్తారు. ఈ విహారయాత్రకు సుభాష్ మొదట రానని చెప్పినా కుట్టన్ బలవంతం మీద ఆఖరి నిమిషంలో కార్ ఎక్కుతాడు. మంజుమ్మల్ బ్యాచ్ కొడైకెనాల్‌లోని అందమైన ప్రదేశాలన్నీ చూశాక ఆఖరిలో గుణ కేవ్స్ చూడటానికి వెళ్తారు. ఆ గుహలు బయట నుంచి చూడటానికి ఎంత రమణీయంగా ఉంటాయో.. అంతే ప్రమాదకరం కూడా. ఎందుకంటే అక్కడ వందల అడుగుల లోతున్న ఎన్నో ప్రమాదకరమైన లోయలున్నాయి. వాటిలో డెవిల్స్ కిచెన్ కూడా ఒకటి. దాదాపు 150 అడుగులకు పైగా లోతున్న ఆ లోయలో 13మందికి పైగా పడిపోయారు.. వీరిలో ఏ ఒక్కరూ ప్రాణాలతో తిరిగిరాలేదు. అందుకే గుణ కేవ్స్‌లోని ఆ ప్రమాదకర లోయలున్న ప్రాంతాలున్న చోటుకు వెళ్లడాన్ని అటవీశాఖ వారు.. పోలీసులు నిషేధించారు. కానీ, మంజుమ్మల్ బాయ్స్ అక్కడున్న అటవీ సిబ్బంది కళ్లుగప్పి.. ఫెన్సింగ్ దాటి గుణ కేవ్స్‌లోని ఆ ప్రమాదకరమైన ప్రదేశానికి వెళ్తారు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ లోయ నుంచి సుభాష్‌ను ప్రాణాలతో కాపాడి తీసుకురావడానికి తోటి స్నేహితులంతా ఏం చేశారు? అన్నది ఈ సినిమా ఇతివృత్తం.

# హాలీవుడ్‌లోనూ అవే కష్టాలు: ప్రియాంక

బాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా కొనసాగుతూనే హాలీవుడ్‌లో స్థిరపడ్డారు ప్రియాంక చోప్రా. అక్కడకు వెళ్లిన తొలినాళ్లలో ఎన్నో అవమానాలు ఎదుర్కొన్నట్లు తెలిపారు. అక్కడి వారెవరూ కనీస గౌరవం ఇవ్వలేదన్నారు. 'భారత్‌లో ఉన్నప్పుడు హాలీవుడ్ ప్రముఖ మ్యాగజైన్‌ల కవర్‌పై నా ఫొటో ఆరుసార్లు వచ్చింది. విదేశాలకు వచ్చాక ఎవ్వరూ కనీసం నాతో ఒక మీటింగ్ కూడా నిర్వహించలేదు. ఎన్నో ఎదురుదెబ్బలు, తిరస్కరణలు అనుభవించాను. వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని మౌనంగా నాపని నేను చేశాను. అదే ఈరోజు హాలీవుడ్‌లోనూ నాకు గుర్తింపు రావడానికి కారణమైంది. భారత్ నుంచి ఇక్కడకు రాగానే ఎంతో భయపడ్డాను. నాకు తెలియని పరిశ్రమ, పలకరించేవారు ఎవ్వరూ లేరు. ఒక్కోసారి అర్ధరాత్రి సమయంలో ఒంటరిగా ఉన్న భావన మనసును కుంగదీసేది. అయినా ధైర్యంగా ముందుకు సాగాను' అని చెప్పారు. గతంలో ప్రియాంక ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. బాలీవుడ్ లోని రాజకీయాలకు విసిగిపోవడం వల్లే హాలీవుడ్ లో స్థిరపడ్డాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 'హిందీ చలన చిత్ర పరిశ్రమలో నన్ను ఓ మూలకు తోసేశారు. ఎవరూ నాకు అవకాశాలు ఇవ్వట్లేదు. పలువురితో విభేదాలు ఏర్పడ్డాయి. అక్కడ రాజకీయాలు ఉంటాయి. వాటితో నేను విసిగిపోయా. అందుకే బాలీవుడ్ నుంచి బ్రేక్ తీసుకోవాలనిపించింది. అలా అమెరికా వచ్చేశా' అని చెప్పారు. ఇటీవల తన భర్తతో కలిసి 'లవ్ అగైన్' తో అలరించిన ప్రియాంక.. 'హెడ్ ఆఫ్ స్టేట్' అనే యాక్షన్ కామెడీ చిత్రంలో నటిస్తున్నారు. అలాగే త్వరలో విడుదల కానున్న 'టైగర్' అనే డాక్యుమెంటరీలో అంబా అనే ఆడపులి పాత్రకు తన గొంతు అందిస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**